సూర్య
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 28 ఏప్రిల్ 2024 | పేజీలు 11

## ఎన్డీఏ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను ఆదరించండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం, బీజేపీ బలపరిచిన ఎన్డీఏ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను రానున్న ఎన్నిక ల్లో గాజుగ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని క్లస్టర్ ఇంచార్జి పులిగోరు మురళీ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం 32వ డివిజన్ పరిధిలో ఇం టింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన వెంటనే వార్డు లోని ప్రతి సమస్యను పరిశీలించే బాధ్యత స్వయంగా తీసు కుంటానని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునిరామయ్య, వార్డ్ ప్రెసిడెంట్ దేవరాజులు, చంద్ర శేఖర్, జనసేన నాయకులు భాస్కర్ సాయి, ఖాదర్ పాల్గొన్నారు.


టీడీపీ తరపున ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పులిగోరు మురళి

### మద్యం అక్రమ రవాణా, నిల్వ, అమ్మకాలు జరగకుండా

## అధికారుల పర్యవేక్షణ ఉండాలి

- కోడ్ ఉల్లంఘనలపై జిల్లా ఎక్సైజ్ కంట్రోల్ రూం నంబర్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయండి
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులతో మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ అక్రమంగా మద్యం రవాణా, నిల్వ, అమ్మకాలు జరగకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, ఎట్టి పరిస్థితిలోనూ ఉల్లంఘనలు ఉండరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులతో మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలపై సమీక్ష నిర్వహించి మాట్లా డుతూ జిల్లాలోని డిస్టిల్లరీ, ఔట్లెట్‌లలో సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని, అక్కడ నుండి మద్యం రవాణా వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు ఉండాలని సూచించారు. జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి జానకి రాములు వివరిస్తూ జిల్లాలోని తిరుపతి, ఓజిలి డిపోల నుండి 24 వాహనాల ద్వారా రవాణా చేస్తున్నామని వాటికి జిపిఎస్ ఏర్పాటు ఉన్నాయని, డిస్టిలరీలలో సిసిటివి ఏర్పాటు చేశారని, జిల్లా కేంద్రంలోనూ, సిఈఓ, డిఈఓల కార్యాలయంలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని మురికివాడల్లో, రహదారికి దూరంగా ఉండి మద్యం అక్రమ నిల్వలు, రవాణాకు అవకాశాలు ఉండే సెన్సిటివ్ ప్రాంతాలుగా 21 గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ మద్యం ఔట్లెట్ లలోని సేల్స్ ఉద్యోగులు, సూపర్వైజర్లు కలిపి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల మేరకు 15 మందిని తొలగించడం జరి గిందని తెలిపారు. గత సంవత్సరం మద్యం అమ్మకాలు పరిగణనలోకి తీసుకుని, ఇప్పుడు

మిగతా 2లో




నూతన కోర్టు భవనం ప్రారంభోత్సవంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్. గవాయ్, జస్టిస్ ఎస్‌విఎన్.భట్టి

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారతదేశం

- న్యాయ వ్యవస్థ ప్రతిష్ట పెంచేలా పనిచేద్దాం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్. గవాయ్, జస్టిస్ ఎస్‌విఎన్.భట్టి

**చిత్తూరు లీగల్ మేజర్‌న్యూస్:** భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం నకు ప్రతీక అని, న్యాయ వ్యవస్థ ప్రతిష్ట పెంచేలా పనిచేద్దాం అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.ఆర్.గవాయ్, వి.ఎన్.భట్టి పేర్కొన్నారు. శనివారం చిత్తూరు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన న్యాయస్థాన భవనాల సముదాయముల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయ్ విచ్చేశారు. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌విఎన్. భట్టి, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ ఠాగూర్, హైకోర్ట్ ఆఫ్ ఏపీ చిత్తూరు అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ శ్రీ జస్టిస్ రావు రఘునందరావ్, జిల్లా జడ్జి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ మాట్లాడు తూ తాను రెండోసారి చిత్తూరు జిల్లాకు రావడం సంతోషంగా ఉందని, చిత్తూరు జిల్లాలో బార్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొని భవన ప్రారంభోత్సవం చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. భిన్నత్వం లో ఏకత్వం మన దేశ ప్రతీక అని, సర్వమత సమ్మేళనం తో స్వేచ్ఛాయుత ఆలోచనలు చేసేందుకు రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. చిత్తూరు జిల్లా నుండి ఎంతోమంది విశిష్టమైన వ్యక్తులు న్యాయవ్యవస్థలో వారి సేవలు అందిస్తున్నారని, ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ ఎస్‌విఎస్ భట్టి గురించి ప్రస్తావిస్తూ న్యాయవ్యవస్థలో పని చేసేవారు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. న్యాయవాదులు నిజాయితీ, ధైర్యం, అంకితభావంతో

మిగతా 2లో

## ఎంసీఎంసీ సెంటర్ పరిశీలన

- ఎన్నికల అసెంబ్లీ నియోజక వర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో 23- పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని 167 - తిరుపతి, 168 - శ్రీకాళహస్తి, 169- సత్యవేడు (ఎస్.సి) అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు

మిగతా 2లో





## 'చంద్రగిరి'లో గేమ్ చేంజర్ 'డాలర్స్' దివాకర్ రెడ్డి

08 పేజీ

### మంచి జరిగి ఉంటే..

## ఓటు వేయండనే నేత జగన్

- వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మీ బిడ్డ మీకు మంచి చేసి ఉంటే ఓటు వేయండి అని ధైర్యంగా అడగగలిగిన నేత ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని" గూడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

మిగతా 2





లక్ష్మీ ప్రియాను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

## పదోతరగతి విద్యార్థినికి కలెక్టర్ అభినందన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** 10వ తరగతి పరీక్షల్లో 596 మార్కులు సాధించిన కే. లక్ష్మీ ప్రియ (మున్సిపల్ హైస్కూల్ శ్రీకాళహస్తి)ను అభినందిస్తూ న్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ డిఈఓ శేఖర్ తదితరులు.

## గులకరాయికి శిక్ష విధించాలని తెలుగుదేశం పార్టీ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గాయపరిచిన గులకరాయిని వెతికి పట్టుకొని చట్ట పరిధిలో గులకరాయికి తగుశిక్ష విధించాలని తెలుగుదేశం పార్టీ నేత కాసరం రమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని గెలిపించండి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పార్టీ కూటమి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ని గెలిపించాని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , స్వర్ణముఖి నది ఆయకట్టు మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు అన్నారు.మండలంలోని మండల కేంద్రమైన పెళ్లకూరు పంచాయతి నందు ఇంటిటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ప్రతి గడపకి వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పేరం మధు నాయుడు, రాధా నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి,కన్నలి వాసు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ మేనిఫెస్టో పేదలకు వరం-టీడీపీ



సిక్స్ ప్యాక్ కరపత్రాలను అందిస్తున్న నిధి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో పేదలకు వరం లాంటిదని జీడి నెల్లూరు టీడీపీ అభ్యర్థి తామస్ తమ్ముడు నిధి అన్నారు. శనివారం మండలంలోని పచ్చికాప లంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సిక్స్ ప్యాక్ కరపత్రాలను ప్రజలకు అందించి వివరించారు. తెలుగుదేశం పార్టీని ఆదరించి జీడి నెల్లూరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు వారి బృందం, నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, జిల్లా మాజీ తెలుగు యువత కార్యదర్శి మోహన్ మురళి, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్ వర్మ, చంగల్రాయిరెడ్డి, జయరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, చంగల్ రాయులు, వెంకటాద్రి, వెంకటేష్, రమణారెడ్డి, మొగులయ్య, మురగ య్యా, చిన్నప్ప, ఏం శేఖర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం కేంద్రంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కార్వేటినగరం చెందిన లలితమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా వారు కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నాగార్జున రాజేష్ శ్రీకాంత్, పృద్వి, అమరా, చంద్ర రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశం

(మొదటి పేజీ తరువాయి...)

వృత్తిలో కష్టపడి రాణించాలని ఆకాంక్షించారు. కోర్టులో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టామన్నారు. సాంఘిక, ఆర్థిక న్యాయం ద్వారానే సమ న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ . వి. ఎన్. భట్టి మాట్లాడుతూ న్యాయవ్యవస్థ ప్రతిష్ట పెంచేలా పనిచేయాలని తెలిపారు. చిత్తూరులో కొత్తగా నిర్మించిన న్యాయస్థాన భవన సముదాయంప్రారంభోత్సవము నకు విచ్చేయడం సంతోషంగా కలదన్నారు.కోర్టులలో న్యాయవాదులు పనిచేసేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. కాలం ఎంత విలువైనదని, కాలానుగుణంగా మన వృత్తిలో వచ్చే మార్పులకు అనుగుణంగా మనం పనిచేయడంతో ఆ వృత్తి లో రాణించగలమన్నారు.న్యాయవాద వృత్తిలో రిటైర్మెంట్ ఉండదని, కాలానుగుణంగా వచ్చే మార్పులను అన్వయించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు.ఈ సందర్భంగా తనకు ఈ ప్రాంతంతో ఉన్న ప్రత్యేక అనుబంధంను, మర్చిపోలేని తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు.ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో నూతన న్యాయస్థాన భవన ప్రారంభోత్సవమునకు విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎంతో బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఈ భవనాల ప్రారంభోత్సవానికి రావడం చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. చిత్తూరులో నూతన న్యాయస్థాన భవన సముదాయం కార్యక్రమం ఏర్పాటు చేయడంలో బార్ అసోసియేషన్ వారి భాగస్వామ్యం నకు అభినందించారు.వర్గ,మతాలకతీతంగా ఎటువంటి తారతమ్యం లేకుండాన్యాయం అందించే దేవాలయముగా న్యాయస్థానాలను పోల్చి కొనియాడారు.జిల్లా జడ్జి ఈ. భీమారావు మాట్లాడుతూ నూతన న్యాయస్థాన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన గౌ. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు చీఫ్ జస్టిస్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ భవనం లో 15 కోర్టులను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, హైకోర్టు చీఫ్ జస్టిస్ వారు ఘనంగా సన్మానించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేయ గా హైకోర్టు చీఫ్ జస్టిస్ వారిని జిల్లా జడ్జి ఈ.భీమారావ్ ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో వందేమాతర గీతాలాపన తో ప్రారంభం కాగా. జాతీయగీతంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ సీనియర్ డివిజన్ తిరుపతి డి. విజయసారధిరాజు, చిత్తూరు తిరుపతి, నగరి ,మదనపల్లి పుంగనూరు కోర్టుల న్యాయమూర్తులు, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారక నాథ రెడ్డి, చిత్తూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి రాజేందర్ రెడ్డి,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

30 శాతానికి మించకుండా మద్యం అమ్మకాలు ఉండేలా, ప్రతి రోజూ ఉదయం ఓపెనింగ్ స్టాక్ 50 శాతం మించకుండా ఉండేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాల ఉల్లంఘనలపై 9177119097, 9492630970 జిల్లా ఎక్సైజ్ కంట్రోల్ రూం నంబర్ల కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలనీ సూచించారు. జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి రాజేంద్ర వివరిస్తూ మార్చి 16 నుండి ఏప్రిల్ 26 తేదీ వరకు 349 కేసులు బుక్ చేయడం జరిగిందని 20 వాహనాలు సీజ్ చేయబడినాయని, సీజ్ చేసిన మద్యం విలువ రూ. 29.86 లక్షలు అని తెలిపారు. 7 అంతర్ రాష్ట్ర బోర్డర్ పోలీస్ చెక్ పోస్ట్ లు, ఒక అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ తడ పోలీస్ స్టేషన్ పరిధిలో బి.వి పాలెం వద్ద ఏర్పాటు, అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు 2 సురుటుపల్లి, బీవీ పాలెం నందు ఏర్పాటు చేశామని తెలిపారు. 6 అంతర్ జిల్లా చెక్ పోస్టులు వద్ద నిరంతర తనిఖీ చేస్తున్నారని తెలిపారు. సెబ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా 190 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగిందని తెలిపారు. 2019 సం. ఎన్నికలలో మద్యం 4.24 లక్షలు సీజ్ చేయడం జరిగిందనీ, ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఏప్రిల్ 26 వరకు 18 లక్షలుగా ఉందని తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయండనే నేత జగన్

(మొదటి పేజీ తరువాయి...)

అన్నారు. 14 ఏళ్ల తెలుగుదేశం పాలనలో మంచి జరగకపోయినా ..ఓటు కోసం వచ్చే నేత చంద్రబాబు అని చెప్పారు. ఇద్దరిలోనూ వ్యత్యాసాన్ని చూసుకొని ఓటు వేసి ఆదరించాలని, మెరుగైన పాలన ముందుందని ఆయన వివరించారు. తిరుపతి జిల్లా గూడూరు మండలంలోని పారిచర్ల, రాజుపాలెం, వెడిచర్ల, కొండగుంట, కుందకూరు, గొల్లపల్లి, కొమ్మనేటూరు, కందలి, తుంగపాలెం, నాయుడుపాలెం గ్రామాల్లో వైకాపా అభ్యర్థి మేరిగ మురళీధర్ ప్రచారం నిర్వహించారు. మండుటెండలోను ఆయన ప్రచారం కొనసాగింది. ప్రతి గ్రామంలోనూ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో స్థానికంగా ఉన్న ఆలయాల్లో దర్శనం అనంతరం మేరిగ మురళీధర్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పార్టీ కరపత్రాలను పంచుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా గురుమూర్తిని ఆదరించాలని కోరారు. ఆయా గ్రామంలో వైకాపా యద్దల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లు విజయకుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఊటుకూరు యామిని, ఎంపీపీ గురవయ్య, వైస్ ఎంపీపీ మెడనోలు శ్రీనివాసులు రెడ్డి,బాబు రెడ్డి, మనుబోలు కృష్ణయ్య, సన్నిబోయిన మహేంద్ర, పాలిచర్ల భాస్కర్ రెడ్డి, కుందుకూరు సర్పంచ్ శ్రీనివాసులు,నరసయ్య, సిద్దయ్య,బత్తల రాజేష్, కోమనేటూరు సర్పంచ్ గోపాలు,కందల సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు,మస్తాన్ రెడ్డి,వెంకట రమణయ్య,కొండూరు సునీల్ రెడ్డి,కొట్టు అశోక్, పాలిచర్ల మధు, తదితరులు పాల్గొన్నారు.



## ఎంసీఎంసీ సెంటర్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి...)

ఉజ్వల్ కుమార్ ఘోష్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ సెంటర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గసాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ సార్వత్రిక ఎన్నికలు – 2024 నేపథ్యంలో స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ఎంసిఎంసి, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్ కంట్రోల్ రూం, సోషల్ మీడియా మానిటరింగ్‌ను పరిశీలించి లోకల్ ఛానల్ టెలివిజన్ లో ప్రసారమయ్యే కార్యక్రమాలతో పాటు సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు సంబంధించి మీడియా లో వచ్చే ప్రతికూల వార్తలు, పిర్యాదులకు సంబందించి వివరాలను, సోషల్ మీడియాకు సంబంధించి ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, యూ ట్యూబ్ మాధ్యమాలలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలకు ఎంసిఎంసి ప్రీసర్టిఫికేషన్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పీ ఆర్ ఓ ఈశ్వరమ్మ, అబ్జర్వర్ లైజన్ అధికారి సురేంద్ర ఉన్నారు.

**ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులకు సంప్రదించండి**

23- పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని 167 – తిరుపతి, 168 – శ్రీకాళహస్తి, 169- సత్యవేడు (ఎస్.సి) అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ గారు తిరుపతి జిల్లా కలెక్టరేట్లోని జెసి కోర్ట్ హాల్ నందు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గం.ల నుండి 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, నేరుగా కలిసి ఫిర్యాదు చేయదలచిన వారు సూచించిన సమయంలో సంప్రదించవచ్చు అని వెల్లడించారు.అలాగే ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు ఏవైనా ఉంటే నేరుగా కలవలేని వారు సెల్ నంబర్: 07569909928 ద్వారా సంప్రదించవచ్చునని వారు తెలిపారు.

# తిరుపతి కూటమి బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌కు కుల గండం

- అతను ఎస్సీ కాదు బీసీ- సి కులానికి చెందినవాడు
- తండ్రి చిరంజీవి ఓ చర్చ్ ఫాదర్
- తల్లిదండ్రులను క్రిస్టియన్ మతం పద్ధతి ప్రకారమే సమాధి
- 12వ తరగతిలోని అతను హిందువు కాదని సర్టిఫికెట్లలో ఉంది
- ఐఏఎస్ హోదాలో అతను అందర్నీ మేనేజ్ చేసి ఎస్సి కులానికి చెందిన వాడిగా చిత్రీకరించి ఎస్సీ ఎస్టీ హక్కులను కాలరాశాడు
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకుడు మురళీకృష్ణ వరప్రసాద్‌పై కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు
- వెంటనే అతని నామినేషన్ ను తిరస్కరించాలని వినతి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి మాజీ ఎంపీ, గూడూరు ఎమ్మెల్యే ప్రస్తుత తిరుపతి కూటమి బిజెపి ఎంపీ అభ్యర్థి వెలుగు పల్లి వరప్రసాద్‌కు కుల గండం ఏర్పడింది. వాస్తవంగా అసలు వరప్రసాద్ ఎస్సీ కులానికి చెందినవాడు కాదు. అసలు వరప్రసాద్ క్రిస్టియన్ బిసి సి కులానికి చెందినవాడు. ఎస్సీ కులానికి చెందినవాడని ఫేక్ సర్టిఫికెట్లతో 2014 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా, అదేవిధంగా 2019 ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడు. దీనిపై అప్పట్లోనే రిటైర్డ్ డిఎస్పీ పోలీస్ అధికారి కారుమంచి జయరామ్ వరప్రసాద్‌పై హైకోర్టులో పిటిషన్ వేశాడు. వాస్తవంగా వరప్రసాద్ ఎస్సీ కులానికి చెందినవాడు కాదని క్రిస్టియన్ కులానికి చెందినవాడని అప్పటి కేంద్ర రాష్ట్ర జిల్లా ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేసి చివరికి ఆయనపై కోర్టుకు వెళ్ళాడు. అంతేకాకుండా ఆర్టిఏ ప్రకారం వరప్రసాద్ కులంపై వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. కానీ ఇంతవరకు వాటికి సమాధానాలు అందలేదు. ఈమధ్య రెండు రోజుల క్రితం ఆయన మృతి చెందారు. అసలు వాస్తవంగా వరప్రసాద్ తండ్రి చర్చ్ ఫాదర్. తల్లిదండ్రులు ఇద్దరినీ క్రిస్టియన్ మత ప్రకారం సమాధులు చేశారు. ఇప్పటికి కూడా వారిద్దరి సమాధులు ఉన్నాయి. వరప్రసాద్ ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే అతను హిందువు కాదని క్రిస్టియన్ అని నిర్ధారించారు. వీటన్నిటిని పక్కన పెట్టి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి కూటమి పార్లమెంట్ అభ్యర్థిగా వరప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. అయితే అతని నామినేషన్ వెంటనే తిరస్కరించాలని ఏపీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకుడు మురళీకృష్ణ శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. అలాగే సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్‌కు వినతి పత్రం ద్వారా మురళీకృష్ణ ఫిర్యాదు చేశాడు. వెంటనే వరప్రసాద్ నామినేషన్ను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మురళీకృష్ణ మీడియాతో మాట్లాడారు. అసలు వాస్తవంగా వరప్రసాద్ క్రిస్టియన్ బిసిసి కులానికి చెందిన వాడని, తాను ఐఏఎస్ హోదాలో పనిచేస్తున్న కాలంలో అందరిని మోసం చేశాడని, అసలు వాస్తవంగా అతను క్రిస్టియన్ కులానికి చెందిన వాడని స్పష్టం చేశారు. వరప్రసాద్ ఎస్సీ ఎస్టీ హక్కులను కాలరాచారని బాధపడ్డారు. ఇతని జీవిత చరిత్ర నా దగ్గర ఉందని అతను పుట్టినరోజు నుంచి నేటి వరకు అతని కులానికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు చివరికి వరప్రసాద్ క్రిస్టియన్ బిసి – సి కులానికి చెందిన వాడని సర్టిఫికెట్ ఉందని తెలియజేశారు. వరప్రసాద్ నామినేషన్ దాఖలపై వెంటనే కేంద్ర రాష్ట్ర జిల్లా ఎన్నికల అధికారులు అలాగే దీనిపై తిరుపతి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ స్పందించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా సోమవారం వరప్రసాద్ పై హైకోర్టులో రిట్ వేయనున్నట్లు మురళీకృష్ణ స్పష్టం చేశారు. వరప్రసాద్ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులు సభబే అంటారా లేకుంటే తిరస్కరిస్తారా అనేది రెండు రోజుల్లో తేలే అవకాశం ఉంది.



## సుధీర్ రెడ్డిని ఆశీర్వదించండి రేణిగుంట అభివృద్ధి చేసి చూపిస్తాం

- మండలంలో జోరుగా టీడీపీ ప్రచారం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి సాగనంపెందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి అన్నారు. శనివారం రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించచన బొజ్జల సుధీర్ రెడ్డి, రేణిగుంట పట్టణంలో బొజ్జల రిషితా రెడ్డి చేపట్టిన ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో పాల్గొన్నారు.బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లును ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు గారు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని చంద్ర బాబు ఇచ్చిన హామీనీ గుర్తు చేశారు. ఈ సందర్భంగా బొజ్జల రిషిత రెడ్డి మాట్లాడుతూ. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో బలంగా ఉంది అన్నారు.చదువుకున్న యువతకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉమ్మడి కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో వచ్చే విధంగా పవన్ తెలిపారు. అంతేకాకుండా స్థానిక యువతకు 33% జాబ్స్ ఇక్కడ లోకల్ యూత్ ఇక్కడ లోకల్ ప్రాక్టీస్ కంపెనీలో ఉద్యోగం వచ్చేలా తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టీడిపి మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి టిడిపి సీనియర్ నాయకులు వెంకటేష్ చౌదరి, మహబూబ్ బాషా,రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజి రెడ్డి హాలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్వరాలు కట్టడికి అన్ని రకాల ఆరోగ్య చర్యలు చేపడతాం...

- డాక్టర్ చంద్రకళ



**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కట్టువ పల్లి గ్రామంలో శనివారం 104 వాహనం ద్వారా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారిణి చంద్రకళ ఆ గ్రామంలో జ్వర లక్షణాల ఉన్న వారిని పరీక్షించి పలు ఆరోగ్య సలహాలతో అవసరమైన వైద్యం అందించారు. మందులు, ఇంజక్షన్లు వేశారు. ఆ గ్రామంలో గత కొన్ని రోజులుగా కొందరు జ్వరాలు సోకి కీళ్లు నొప్పులతో అస్వస్థతకు గురై కొందరు ప్రైవేటు వైద్యం పొందారు. వైద్య సిబ్బంది ఈ సంఘటనపై ఆ గ్రామంలో క్రమంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. డాక్టర్ చంద్రకళ దృష్టికి ఆ గ్రామ సమస్య తెలపడంతో అనారోగ్య బారిన పడి అస్వస్థతకు గురికావడానికి కారణాలు ఏమిటో తెలుసుకోవాలని కొందరి రోగుల నుండి రక్తం శాంపిల్స్ తీసి జిల్లా కేంద్రానికి పంపించి తెలుసుకుంటామని ఆమె గ్రామస్తులకు తెలిపారు. ఎవరికైనా రక్త పరీక్షలు చేసుకోవాలనుకుంటే దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేస్తారని చెప్పారు. ప్రధానంగా గ్రామంలో పారిశుధ్య సమస్య పట్టించుకోవడంలేదని, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ సరే లేదని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని డాక్టర్ దృష్టికి తెచ్చారు. ఆరోగ్య సిబ్బంది వైపు నుండి అన్ని రకాల ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి జ్ఞానేశ్వరి, ఏఎన్ఎమ్స్ వజ్రమ్మ, మహాలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య ఆశా వాలంటీర్స్ బుజ్జమ్మ, ద్వారక, పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థిలను గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో దువ్వూరు బాలచంద్ర రెడ్డి



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మే 13వ తేదీన జరుగునున్న ఎన్నికలలో వైసీపీ బల పరిచిన సూ ళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యను, తిరుపతి పార్లమెంటు ఎంపీగా మద్దెల గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి మండల పరిధిలోని తొగరాముడి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధికి చెందిన కరపత్రాలను అందిస్తూ, ఈసారి మరల వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజలకు అందించే అభివృద్ధి పథకాలు గురించి తెలుపుతూ కరపత్రాలను అందజేశారు. వీరితో పాటు అక్కరపాకు పంచాయతీ సర్పంచి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరుపల్లి సర్పంచి గోపిరెడ్డి, ప్రసాద్ నాయుడు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సంక్షేమానికి ఓటెద్దాం

- బావి తరాల భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం
- మాజీ మేయర్ కటారి హేమలత

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సంక్షేమానికి ఓటు వేసి భావితరాల భవిష్యత్తు బంగారు బాటలు వేద్దామని మాజీ మేయర్ కటారి హేమలత అన్నారు. ఈ మేరకు శనివారం నగరంలోని 33, 34, 4 డివిజన్ల లోని గంగనపల్లి, కన్నయ్య నాయుడు కాలని, బాలాజీ కాలని, నజీర్ కాలని, కట్టమంచి లలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాలకు బాటలు వేసుకునేందుకు వీలుగా ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్ళి టిడిపి అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వరదరాజులు, టిడిపి నేతలు కటారి లావణ్య, గోపి, కిషోర్, ఉదయ, లీలావతి, నీరజ, దుర్గ, కవిత, అను, సబిత, బాబు రెడ్డి, యల్లప్ప, శివకుమార్, చరణ్ కుమార్, రియాజ్, మున్నా, అబుల్, బుజ్జి, సోమ శేఖర్, శ్రీనివాసులు, చందు, జ్యోతిరెడ్డి, జనసేనా నేతలు రూపేష్, ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గురజాల ప్రతిమ మాజీ మేయర్ కటారి హేమలత ఇతర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు



## గడపగడప కార్యక్రమంలో వైకాపా నేతలు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజవర్గం ముంగర మడుగు గ్రామ పరిధిలోని శనివారం గడప గడపకి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మీకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కొన్నారు. అందుంటే ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి అఖండ మెజారిటీతో పూతలపట్టు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్‌ని, చిత్తూరు ఎంపి అభ్యర్థి ఎన్ రెడ్డప్పని గెలిపించాలని వైకాపా మండల నాయకులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామ చంద్రారెడ్డి రాష్ట్ర పాల ఏకరి కార్పో రేషన్ చైర్మెన్ ఎం.బి.కుమార్ రాజా, లలితా థామస్ మండల పార్టీ ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఎల్లప్ప, ప్రకాష్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మార్కొండ, ప్రభు నాయుడు విజయ్ వెంకటరమణ నాథ్ ల్వెల్, అమ్ములు సెల్వరాజ్ గోపి నాగరాజు లక్ష్మయ్య. సోమశేఖర్ పి.బాబు. చిన్న చిట్టి గ్రామ ప్రజలు పాలాక్షి రెడ్డి ఈశ్వర్ రెడ్డి,జిల్లా యువత ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు. పొన్నరి దామోదర్ రఘుపతిరాజు ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

## వైసీపీని ఆదరించాలి, కిలివేటి సంజీవయ్యను గెలిపించాలి

- నాయుడుపేట ఎంపీపీ కురుకుండ ధనలక్ష్మి
- వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్

నాయుడుపేట మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో వైకాపాని ఆదరించి, సూళ్లూరుపేట నియోజకవర్గ వైకాపా అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను, ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని గెలిపించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్‌అన్నారు. గురువారం నాయుడుపేట మండలంలోని అరవ పెరిమిడి పంచాయతీలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజీవయ్య మద్దతుగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతిగడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అరవ పెరిమిడి పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరవ పిరమిడి సర్పంచ్ రెడ్డం శంకర్, సచివాలయ కన్వీనర్లు హరి, అమరావతి, కుంపటి మురళి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



### దళితులను మోసం చేసిన

# ఏకైక సీఎం జగన్ రెడ్డి

**- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు ఆరోపణ**



మాట్లాడుతున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దళితులను నిలువెల్లా మోసం చేసి రాక్షస పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశంలో జగన్మోహన్ రెడ్డి ఒక్కడే అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు ఆరోపించారు. శనివారం ఆయన సమతా సైనిక దళ్ జిల్లా ప్రతినిధులతో కలిసి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. దళిత బిడ్డలను చదువులకు దూరం చేసి కుట్రతో ఉన్నత విద్యలు అభ్యసించే అవకాశం లేకుండా పథకాలను మార్చేసిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఓ దళిత కుర్రోడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును దగ్గర కూర్చోబెట్టుకుని దళితులపై దాడులను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి వచ్చే నెల 13 వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగు రీతిలో బుద్ధి చెప్పాలని దళితులకు పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల్లో జగన్ పార్టీని రాష్ట్రంలోని దళితులందరూ ఏకమై ఇంటికి పంపడం ఖాయమన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అభ్యర్థిగా బరిలోకి నిలపడం జగన్ అసమర్ధతకు, అరాచకాలకు ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. 16 సిబిఐ కేసులు, 8 ఈడీ కేసులు ఎదుర్కొంటున్న జగన్ రెడ్డి ఆయా జిల్లాల్లో తమ పార్టీ ఆఫీసుల నిర్మాణానికి దళితుల భూములను స్వాధీనం చేసుకుని, వారిని వేదించడం దారుణమన్నారు. వైకాపాకు చెందిన దళితులపైనే దాడులకు పాల్పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఆ పార్టీకి మరోసారి అధికారం కట్టబెడితే ఇతర సామాజిక వర్గాలను సైతం వదలబోరని స్పష్టం చేశారు. ఈ విషయంలో దళితులతో పాటు ఇతర సామాజిక వర్గాలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సమతా సైనిక దళ్ జిల్లా ప్రతినిధురాలు, చిత్తూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాజేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఓట్లు వేస్తే ప్రజలందరూ మూకుమ్మడిగా ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిందే అన్నారు. వైకాపా ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం బాధాకరమన్నారు. ముఖ్యంగా దళితులను టార్గెట్ చేస్తూ తమ అధికార దాహాన్ని తీర్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్ రెడ్డి పై గతంలో కోడికత్తి, తాజాగా గులకరాయి దాడి ఘటనల్లోనూ దళిత యువకులే పావులుగా మారడాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. తన సొంత భూమిలో వైకాపా కార్యాలయం నిర్మించేందుకు సమ్మతించని కారణంగా స్థానిక పోలీసులను పురిగొల్పి వైకాపాకు చెందిన తనతో పాటు, తన కుటుంబ సభ్యులకు 41 నోటీసులను జారీ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 2019 సంవత్సరంలో జరిగిన చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ అక్రమ మార్గాలతో వైకాపా కార్పొరేషన్ ను దక్కించుకుందన్నారు. ఇకనైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి వైకాపాకు గట్టి బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. కాగా ఈ సమావేశంలో పలువురు సమతా సైనిక దళ్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు బైక్ ర్యాలీ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సీ.రామాపురం పంచాయతీ నుంచి నెన్నూరు వరకు తుడా చైర్మన్ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్ఆర్సిపి నాయ కులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బైక్ ర్యాలీగా వెళ్లి నెన్నూరులోని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమానికి మండల వైఎస్సార్సీపి నాయకులు అభిమానులు కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు తప్పక హాజరై సభను జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# బీసీ డిక్లరేషన్ టీడీపీతోనే సాధ్యం

**- తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవా రెడ్డి**



తెలుగుదేశం బీసీ సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డివారి గురవారెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం కొత్త వీరపురం వద్ద మండల బీసీ సెల్ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవం నుండి బీసీలు పార్టీకి వెన్ను దన్నుగా ఉన్నారని బీసీలను అభివృద్ధి చేసేందు కోసం నిరంతరం పాటు పడిందని బీసీలకు ఆదరణ పనిముట్లు. కులాల వారీగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిందని బడుగు బలహీన వర్గాల పునాదుల మీద నిలబడిన పార్టీ అని ఇది మనందరి పార్టీ అని తెలిపారు, ఈ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్ తగ్గించి సుమారు 16,800 మందికి వార్డ్ మెంబర్లుగాను, సర్పంచ్ లు గాను, ఎంపీటీసీలుగాను, జడ్పిటిసిలుగాను పోటీ చేసే అవకాశం బీసీలకు పోయిందని తెలియజేశారు. అదేవిధంగా బీసీ కార్పొరేషన్లన్నీ నిధులు లేకుండా వ్యవస్థలని నిర్వీర్యం చేశారని మాట్లాడారు రాబోయే రోజుల్లోవైస్సార్ ప్రభుత్వంకి చమర గీతం పాడి ఇంటికి సాగనంపుతామని తెలిపారు. బీసీల అభివృద్ధి చెందారంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయు డు గారు గోపాల కృష్ణా రెడ్డి అని తెలిపారు, అన్ని గ్రామా లలో త్రాగునీరైన సాగునీరైన మెరుగైన వస తులు కల్పించింది ఏర్పేడు నుం డి కొత్త వీరాపురం వర కు తారు రోడ్డు నిర్మాణం చేసిన ఘనత చంద్ర బాబు నాయుడు గోపాల కృష్ణారెడ్డి అన్నారు. జయహో కార్యక్రమం సుమారు కోటి మందికి చేరవేసి రాబోయే మన ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాల గురించి బీసీలకు పెన్సన్ 50 సంవత్సరాలకే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నెలకు 4000 రూపాయలు ఇస్తారని బీసీలకు నామినేటెడ్ పదవులు 33 శాతం ఇచ్చే విధంగా చంద్రబాబు నాయుడు ప్రకటించారు అన్నారు. గతంలో చంద్రబాబునాయుడు 36 వేల కోట్ల సప్తై నిధులను బీసీ అభివృద్ధి సంక్షేమాన్ని ఖర్చు చేశారు మరి జగన్ మోహన్ రెడ్డి సుమారు 75 వేల కోట్లను బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బీసీ వ్యతిరేకి అయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పెళ్లి కానుక అన్నా క్యాంటీన్లను విదేశీ విద్యోన్నతి తత్ర 37 పథకాలను రద్దు చేసిన బీసీ వ్యతిరేకి జగన్ మోహన్ రెడ్డి అన్నారు మరి బీసీ డిక్లరేషన్ ద్వారా చంద్రబాబు నాయుడు చంద్రన్న బీమాను పది లక్షలకు పెంచి బీసీ బాంధవుడు చంద్రబాబు నాయుడు అన్నారు అదే విధంగా బీసీ ఏర్పాటు చేసిన కార్యక్రమాలను రేపు బీసీలందరూ ఎంత కంటముతో ప్రజలకు వివరించి చంద్రబాబు నాయకత్వం బలపరచాలని కోరారు. బీసీ వర్గాల మీదమీద కేసులు పెట్టడం తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు అదేవిధంగా బీసీ వర్గాల వారిని ప్రజాస్వామ్యతంగా పోరాటం చేస్తే చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా మాలాంటి వాళ్లంతా జైలుకు పంపడమా ఈ వైసీపీ జగన్ మోహన్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డినీ మీ బీసీ సాధికారిత అని ప్రశ్నిస్తున్నాం అలాగే గతంలో ఉన్న మాదిరిగా కార్పొరేషన్లు మరల బలోపేతం చేసి ఆదరణ పనిముట్లు పున రుద్దింపజేసి బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటారని తెలియజేశారు, తర్వాత యూనిట్ ఇ న్చార్జి సామా అంకయ్య మాట్లాడుతూ మాట్లా డుతూ తెలుగుదేశం బీసీలకు పుట్టినిల్లని అయితే ఎక్కువ మంది బీసీలు జగన్మోహన్ రెడ్డి మాయ మాటలకు మోసపోయారని తెలిపారు. మళ్లీ ఇలాంటి పొరపాట్లు చేస్తే ఆంధ్రప్రదేశ్ లో ఇంకే మి మిగలవని ఈ ప్రభుత్వంలో బీసీల పైన జరి గిన దాడులు గురించి మాట్లాడుతూ తోట చంద్ర య్య. అమర్నాథ్ గౌడ్ ఇంకా ఎందరో అంత మయ్యారని తెలిపారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి బీసీ డిక్లరేషన్ ఇవ్వడం జరిగిందని బీసీ లకు ప్రత్యేక రక్షణ చట్టం చంద్రబాబు తన సాధ్య మవుతుందని తెలిపారు. సమావేశంలో బీసీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువా రెడ్డిని బీసీ సోదరులు పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డి వారి గురువా రెడ్డి. మండల మాజీ వైస్ ఎంపీపీ మురుగన్. మండల బీసీ సెల్ అధ్యక్షులు మునిరెడ్డి. పార్లమెంట్ బీసీలు ఉపాధ్యక్షులు ఆర్ సుబ్రహ్మణ్యం. యూనిట్ ఇంచార్జ్ భూపతి యాదవ్. పార్టీ బీసీ నాయకులు గిరి. సుబ్ర హ్మణ్యం. శ్రీనివాసులు. హంస ముని. రామిరెడ్డి. సుబ్రహ్మణ్యం. లత మండల పార్టీ అధ్యక్షులు పున్నారావు. పార్టీ నాయకులు కృష్ణవేణి. కేకే రమణ. నిరంజన్. నరసింహనాయుడు. భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై ఎన్ఆర్ఐ సమరభేరి

**- బాబు వస్తే ఎన్ఆర్ఐ తరపున లక్ష ఉద్యోగాలు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జగన్ అరాచక పాలనలో మునిగిపోతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడేందుకు టీడీపీ ఎన్ఆర్ఐ సమం˘భేరి మోగించిందని ఆ విభాగం నాయకులు అన్నారు. శ్రీకాళహస్తి ఎన్టీఆర్ భవన్‌లో శనివారం టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపి ఎన్ఆర్ఐ గల్ఫ్ కౌన్సిల్ మెంబర్ కె.వెంకట్ మాట్లాడుతూ జగన్ చేతకాని పాలనలో అధోగతి పాలవుతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని చూసి ప్రపంచ ంలోని ఎన్ఆర్ఐలంతా గుండెలు పగిలేలా కన్నీటి పర్యంతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందనీ, ప్రజలకు సామాజిక, ఆర్థిక, స్థిరాస్తి భద్రత కూడా లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ మారకద్రవ్యం ద్వారా దేశ రాష్ట్ర జిడిపిలో వృద్ధిని తీసుకొస్తున్న ఎన్ఆర్ఐ లను వైసిపి నాయకులు గుంటనక్కలంటూ పోల్చ డం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో ఎంతమంది యువకు లు ఉన్నత చదువులు చదివి విదేశాలకు వెళ్లి ఎన్ఆర్ఐ లుగా స్థిరపడ్డారనీ, మాతృభూమి రుణం తీర్చుకోవడం కోసం తిరిగి వారి వారి గ్రామాలు, పట్టణాలకు వెళ్లి అభివృద్ధి చేశారని వివరించారు. మరి నేడు రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాక యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస పోతుందని ఆవేదన చేశారు. ఎన్డీఏ కూటమిలోని చంద్రబాబు అధికారంలోకి వస్తే వారిస్తామన్న 20 లక్షల ఉద్యోగాలకు తోడు ఎన్ఆర్ఐ ల తరుపున తాము మరో లక్ష ఉద్యోగాలు యువతకు స్పష్టం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఏకైక మార్గం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలనీ, రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలోని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. తిరుపతి ఎంపీగా వరప్రసాద్‌ను, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపిస్తేనే ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుమల, శ్రీకాళహస్తి ఆలయాలు సుభిక్షంగా ఉంటాయని చెప్పుకొచ్చారు. ఎన్ఆర్ఐ లు డాక్టర్ హరిప్రసాద్, ఉదయ ప్రకాష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



### ప్రత్యర్థులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన

# ధర్మమే గెలుస్తుంది

**- టీడీపీ అభ్యర్థి థామస్**



జీడి నెల్లూరు టిడిపి అభ్యర్థి థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రత్యర్థులు తనను దెబ్బతీయాలన్న ధోరణితో వ్యవహరిస్తూ తనపై తప్పుడు ప్రచారాన్ని చేసిన ప్పటికీ ధర్మమే గెలిచిం దని గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, దీనిని జీర్ణించు కోలేని వైసీపీ నాయకులు తన నామినేషన్ను చెల్లుబాటు కాకుండా అధికారులపై ఒత్తిడిని తెచ్చారని, చివరకు ధర్మమే గెలిచిందని ఇది మొదటి విజంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో గంగా ధర నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ను ఎగరవేస్తామని, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వైసిపి నాయకులు ఎన్ని ఎత్తుగడలు వేసినా చివరికి తన విజ యాన్ని ఆపలేరని ఆయన అన్నారు. తప్పుడు ప్రచారాలు సృష్టించే వారికి ఇది గుణపాఠం కాక తప్పదని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ వైసిపి ఆగడాలను చూస్తున్నారని, ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పనున్నట్లు ఆయన అన్నారు.



అభినయ్, గురుమూర్తిలకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భూమన

## పోలింగ్ బూత్‌ల ఆక్రమణే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కుట్ర

- ఆధ్యాత్మిక నగరంలో అరాచక శక్తులు భారీ ఎత్తున మోహరింపు
- చిత్తూరు గుండాలు 2 వేల మంది తిరుపతిలో తిష్ట
- ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి

**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతిలో మే 13వ తేదీజరుగునున్న ఎన్నికలలో దుర్మార్గంగా దొంగ ఓట్లతో దర్జాగా గెలవాలని కుట్రపూరితంగా కూటమి నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. బూతులలో అక్రమాలతో గెలిచే దిశగా కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం 10వ డివిజన్ 77,78,79,80 పోలింగ్ బూత్ ల పరిధిలో వెంకటేష్ రాయల్, రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే 11వ డివిజన్ 81,82,83,84,86, 87,88 పోలింగ్ బూత్ ల పరిధిలో కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. గడప గడపకు వెళ్లి కరపత్రాలిస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన అభినయ్‌ని, గురుమూర్తిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అత్యంత ప్రశాంతతకు నిలయమైన తిరుపతిలో కూటమి అరాచక శక్తులను భారీ ఎత్తున మోహరించిందన్నారు. పోలింగ్ రోజున దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దీని అరాచక శక్తులను తిరుపతిలోని సర్వీస్ అపార్ట్మెంట్లు వివిధ హొటల్లు, లాడ్జీలులో దిగారన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్, ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. నిరంతరం మా మీద పడి, దాడి చేసే ఎన్డీఏ కూటమి, కూటమి అభ్యర్థి తిరుపతిలో ఏరకమైన సంప్రదాయాన్ని తీసుకురాబోతున్నారో ప్రజలకు తేటతెల్లమైందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రా రెడ్డి, దొడ్డారెడ్డి మురళి రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, మార్కెట్ గురువారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, శంకర్, ధన పద్దు, సారధి, ముని, మణి, శీను యుగంధర్, గోపి, బుల్లి, వెలకచర్ల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# క్యాండిల్ ర్యాలీకి అర్థం ఉండాలి...

- ఆడవాళ్లును గౌరవించడం నేర్చుకోవాలి...
- కడప రౌడీయిజాన్ని తీసుకువస్తే చూస్తూ ఊరుకోం...
- వయసు, అనుభవం లేని, ఓనమాలు తెలియని వారికి ఇన్ని పదవులా...?
- మా బలం, బలగం నా రెడ్డి సామాజిక వర్గం
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో పండుగ వాతావరణంలో జరగాల్సిన నామినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాశనం చేశారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని వారి స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొన్న నామినేషన్ గొడవలు, నిన్న తిరుచానూరులో క్యాండిల్ ర్యాలీ గురించి నిజాలు తెలియాజేయాలని మీడియా ముందుకు వచ్చాను. నామినేషన్ పండుగ లాంటింది.. దాన్ని ఎమ్మెల్యే నాశనం చేశారు. గత 10 రోజులు నుంచి వైసీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో టీడీపీలో చేరుతున్నారు. చూసి ఓర్వలేక దాడుల కుట్రకు ఎమ్మెల్యే తెరలేపారు. ముహూర్తం మార్చుకోలేక 25న నామినేషన్ పెట్టుకున్నాం. ప్లాన్ ప్రకారం దాడులు చేసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని ముందు రోజు పత్రికా ప్రకటన (ప్రెస్ నోట్ ) ఇచ్చాం. అయినా కూడా ప్లాన్ ప్రకారం నామినేషన్ రోజు ఆర్డీవో కార్యాలయం ఎదుట టీడీపీ జెండాలను కింద వేసి తొక్కారు. రాళ్లు తెచ్చుకుని మా కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. రెండు వర్గాలు ఉంటేనే ఘర్షణ జరుగుతుంది. అలాంటప్పుడు ఇరు వర్గాలపై కేసులు పెట్టాలి. కానీ ఎలక్షన్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి మా కార్యకర్తలపై కేసులు పెట్టారు. కొడుకును కూడా కొట్టించి సానుభూతి రాజకీయాలు చేయగల వ్యక్తి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. నా కోడలి కారు పైకి దాడికి వెళ్లారు. ఎమ్మెల్యే ఆడవాళ్లకు గౌరవం ఇవ్వరని తెలుసు. నామినేషన్ ముగిసిన తర్వాత గౌరవంగా వెళ్లిపోవాలి.. అక్కడే ఉండి రెచ్చగొట్టారని పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. తిరుచానూరులో ర్యాలీ ఎందుకు చేసారో అర్థం కాలేదు. క్యాండిల్ పట్టుకుంటే డబ్బులు ఇస్తామని చెపితే వెళ్లామని మహిళలు చెప్పారు. గంజాయి మత్తులో చిన్న బిడ్డను చిదిమేసిన మానవ మృగాలు పై క్యాండిల్ ర్యాలీ ఎందుకు చేయలేదు ? స్కూల్ విద్యార్థినికి గంజాయి అలవాటు చేస్తే క్యాండిల్ ర్యాలీ గుర్తు రాలేదా? ఇసుక గోతిలో పడి ఓ విద్యార్థి మృతి చెందితే నో క్యాండిల్ ర్యాలీ.. ఎమ్మెల్యే కు బిడ్డల తల్లుల కడుపుకోత ఖచ్చితంగా కొడుతుంది. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. ఎమ్మెల్యే హూందా గా నడుచుకోవాలి. ఒంగోలు లో రంజాన్ రోజు , నామినేషన్ రోజు గొడవలు పెట్టారు. 10 ఏళ్లుగా ఎమ్మెల్యే రౌడీయిజాన్ని చంద్రగిరి చూస్తూనే ఉంది. ఇక ఎన్ని వేషాలు వేసినా పనికాదు.. దొంగ ఓట్లు గురించి మాట్లాడండి. ఒంగోలుకు మీరు నాన్ లోకల్ అన్న విషయాన్ని మర్చిపోవద్దు. నా భర్త పులివర్తి నాని స్వగ్రామం పాకాల మండలం, పులివర్తివారిపల్లి. ముందు మీ లోపాలను మీరు సరిదిద్దుకోండి. వేలు ఎత్తి చూపడానికి పులివర్తి కుటుంబంలో లోపాలు దొరకవని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ముఖ్యంగా కుల రాజకీయాలు మొదలు పెట్టారు. మా బలం, బలగం నా రెడ్డి సామాజిక వర్గం. మీకు ఓట్లు వేసి నష్టపోయిన విషయాన్ని మా రెడ్డి కులస్తులు తెలుసుకున్నారు. ఒక రెడ్డి నైనా స్పెషల్ కాంట్రాక్టర్ ను చేశారా? మంచి పదవులు కట్టబెట్టావా? తుడా ఛైర్మన్, బోర్డు మెంబర్, ఎంపీపీ, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్లు అందరూ మీ కుటుంబ సభ్యులే.. వయసు, అనుభవం, ఓనమాలు తెలియని వారికి ఇన్ని పదవులా...? మిమ్మల్ని ఆప్యాయంగా అభిమానించే ఒక్క రెడ్డి కుటుంబం మీ వెంట లేకుండా పోయింది. కుప్రపాకం మాజీ సర్పంచ్ బుజ్జిరెడ్డి ఎన్నోసార్లు మా వద్దకు వచ్చి వైసీపీలో నష్టపోయానని చెప్పారు. ఆయన ఫోటోతో మాపై బ్లూ మీడియాలో కథనాలు రాయిస్తున్నావు. వైస్ ఎంపీపీ మాధవరెడ్డి అన్యాయం జరిగిందని ఎన్నో సార్లు మా వద్ద మొరపెట్టుకున్నారు. భయం వదిలి మావైపు రండీ అండగా ఉంటాం. నామినేషన్ రోజు ఎమ్మెల్యే ట్రాప్ లో ఇరుక్కోవడం ఇష్టం లేక వైసీపీ నేతలు కొందరు వెనక్కి వెళ్లిపోయారు. 10 మంది ముందుకు వస్తే 90 మంది వెనక్కి వెళ్లిపోయారు. మేము కూడా కేసులు పెడితే బలైపోయేది కార్యకర్తలే. మొదట ఆడవాళ్లను గౌరవించడం నేర్చుకోండి. ఈ సంస్కృతి మంచిది కాదని పులివర్తి సుధారెడ్డి హితవు పలికారు.

# ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉన్న వాళ్లు కాదు

- 30సం.ల సర్వీసుకు 3000 ఆసరా పెన్షన్స్ కన్నా తక్కువ పెన్షన్ పొందుతున్నారు
- విద్య ప్రాథమిక హక్కుగా ఉంటే 30సం. సర్వీసు చేసే ఉద్యోగుల పిల్లలకు విద్య అందించడం ప్రభుత్వ భాధ్యత కాదా...!
- ఉద్యోగుల సమస్యలు అన్నీ ఇన్నీ కావు
- ఐక్య వేదిక చైర్మన్ కె ఆర్ సూర్య నారాయణ




సపమావేశంలో మాట్లాడుతున్న ఐక్య వేదిక చైర్మన్ కెఆర్ సూర్య నారాయణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** దేశంలో భారత రాజ్యాంగానికి లోబడి అన్ని చట్టాలను తూచా తప్పకుండా పాటిస్తూ బాధ్యతగా జీవించేది కేవలం ప్రభుత్వ ఉద్యోగులే అని ప్రభుత్వ ఉద్యోగం చేసే ప్రతివారు ఉన్నవాళ్లు కాదని, ఉన్నంతలో సర్దుకుపోయే వాళ్ళు మాత్రమేనని ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ కె ఆర్ సూర్య నారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక తిరుపతిలోని ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఉద్యోగుల యొక్క చట్టబద్ధమైన హక్కుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల జీతాలకు చట్టబద్ధత కల్పించడం ఉద్యోగులకు చెల్లించాల్సిన వేలకోట్ల పెండింగ్ బకాయిల చెల్లింపు, మెరుగైన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు, ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఉద్యోగుల సమస్యలకు వాటి పరిష్కారానికి చట్టబద్ధ వ్యవస్థ ఏర్పాటు అను అంశాల పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో వృత్తి పన్ను తో పాటు తను తన కుటుంబం కొనుక్కొన్న ప్రతి వస్తువు పై అందరిలాగే పన్నులు చెల్లిస్తూ 12 నెలల తన సంపాదనలో ఒక నెల జీతం ఆదాయపు పన్ను కొరకు చెల్లించే ఏకైక పౌరుడు ప్రభుత్వ ఉద్యోగి అని పేర్కొన్నారు. తనకు వచ్చే ప్రతి రూపాయి పారదర్శకమైందని ఇందులో ఎలాంటి దాపరికం లేదని తెలియజేశారు. తనకు వచ్చిన జీతంలో ఇంటి పనుల కొరకు నియమించుకున్న పని మనిషికి, పాల వ్యాపారికి, పచారీ కొట్టుకూ, సొంత ఇల్లు కడితే ఆ ఇంటి నిర్మాణం కోసం వెచ్చించే ఖర్చులో 25% పైన కార్మికులకు, మిగిలిన 75% ఇతర వృత్తి కార్మికులకు, వ్యాపారులకు చెల్లిస్తూ కారు, బైక్ కొంటే కారు, బైక్ మరమ్మతుల కోసం ఇలా తన నెల జీతం లో తన కుటుంబంతో పాటు దాదాపుగా 10 కుటుంబాలకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో తన జీతం ఉపయోగపడుతుంది అనే విషయం అందరూ గుర్తుంచుకోవాలి అన్నారు. అందరూ తన చేసే పనికి ఏరోజుకారోజు ప్రతిఫలంగా జీతం పొందుతుంటే తన పని చేసిన 30 రోజులకు వచ్చే జీతం కోసం మరో 30 రోజులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏ ఒక్క పౌరుడికి లేదనే విషయం గురించి ప్రస్తావించారు. దేశంలో విద్య ఒక ప్రాథమిక హక్కుగా ఉన్నప్పటికీ తన పిల్లలు కోసం తన ఆదాయం లో ఎలాంటి రాయితీగా లేకుండా పిల్లల్ని చదివించే అతికొద్దిమందిలో ప్రభుత్వ ఉద్యోగి ఒక్కరనే విషయం తెలుసుకోవాలన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదవటానికి రాష్ట్రంలోని దాదాపు 80% శాతం పైన విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తూ ఉండగా ప్రభుత్వ ఉద్యోగి తన ఆస్తిలో సగానికి పైగా ఆదాయం తన పిల్లల చదువు కోసం వెచ్చించాల్సి రావటం ఎంత ఆర్థిక ఇబ్బందో ఆలోచించాలన్నారు. ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఉచితంగా ఇస్తూ, ఇల్లు కట్టిస్తున్న ప్రభుత్వాలు 30 సంవత్సరాల పైన సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు సొంత ఇల్లు అంటూ లేకపోవడం ఇల్లు నిర్మించుకోవాలంటే అప్పులు చేసి బ్యాంకులకు ఈ ఎమ్ ఐ లు చెల్లించలేని దుస్థితిలోకి నెట్టివేయబడుతున్న ఉద్యోగులను ఒకసారి అందరూ చూడాలన్నారు. రాష్ట్రంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే దాదాపు ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ తను 60 శాతం పైన ఆరోగ్యం కోసం ఇన్సూరెన్స్ నెల నెల కడుతున్నప్పటికీ మెరుగైన వైద్యం అందుకోలేకపోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను ఒకసారి పరిశీలించాలన్నారు. తన కుటుంబ సభ్యులకు వైద్యం అందించడానికి లక్షలు వెచ్చిస్తే మెడికల్ రీయింబర్స్మెంట్ అంటూ పెట్టి 20 సంవత్సరాలు క్రితం ఉన్న స్లాబుల ప్రకారం వేలల్లో కూడా తిరిగి పొందలేని నిస్సహాయ స్థితిలో ఉన్న ఉద్యోగుల అవస్థలు పరిశీలించాలన్నారు. వారం రోజులు పని చేసిన జీతం యజమాని ఆపితే వారి ఇంటి పైకి వెళ్లి గట్టిగా ప్రశ్నించే కార్మికులు ఉన్న ఈ దేశంలో లక్షల్లో ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు పెండింగ్లో ఉన్న వేల కోట్ల బకాయిలు ఎప్పుడు ఇస్తారు అని గట్టిగా ప్రశ్నించలేని ఉద్యోగుల అవస్థలు ఒకసారి చూడాలన్నారు. 30సం. ల నిస్వార్థ సర్వీస్ కు పూర్తిస్థాయి పెన్షన్ రావాల్సి ఉండగా కనీసం ఆసరా పెన్షన్ లో సగం అంటే 3000 కన్నా తక్కువ పెన్షన్ తీసుకున్న ఉద్యోగులను వారి కుటుంబాలను ఒకసారి చూడాలన్నారు అదేమని ప్రశ్నిస్తే క్రిమినల్ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఐక్యవేదిక కో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రటరీ జనరల్ బాజ్ పఠాన్ , ఉపాధ్యక్షులు సిహెచ్. పాపా రావు, కేదారేశ్వర రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాస రావు, తిరుపతి జిల్లా అధ్యక్షులు తులసి రామ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు శివయ్య, కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి, సుబ్బారాయుడు, వాసు దేవయ్య, సిపిఎస్ నాయకులు శుభాలక్ష్మి, సమీర్, దేవానంద్, మంజుల, రమేష్ రెడ్డి, నాగశ్వర, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు

## సొంతగూటికి చేరిన మాజీ మున్సిపల్ ఛైర్మన్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి గతంలో తెలుగు దేశం పార్టీలో ఉండి కొన్ని కార ణాల వల్ల వైసీపీలోకి వెళ్లి నేడు మరల టిడిపిలోకి రావడం జరి గింది, పార్థసారధిని తెలుగు దేశం పార్టీలో నారా చంద్రబాబు నాయుడు సమ క్షంలో ఆయన చేతుల మీదు గా తెలుగు దేశం పార్టీ కం డువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వా నించడం జరిగింది, శ్రీకాళహస్తి నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీకి మరింత పట్టు మరింత పెరిగి, బొజ్జల సుధీర్ రెడ్డి విజయానికి దోహద పడుతుందని తెలియజేశారు, కాబట్టి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు కృషిచేసి ఆయనను అఖండ మెజార్టీతో గెలుపొం దించాలని తెలుగు దేశం పార్టీ శ్రేణులను కోరారు, పార్థసారథి విషయం లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కులం మతాలు వంటివి ఎక్కడ చర్చికి రాలేదని ఇటు వంటివి కొంతమంది స్వార్థపరులు కులాలు మధ్య గొడవలు పెడు తున్నారని ఇటువంటి రాజకీయాలు పనికిరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ముత్యాల పార్థసారథి. ఎం నారాయణ. టి ప్రకాష్ నాయుడు. ప్రసాద్ నాయుడు. ప్రభాకర్ నాయుడు. బుగ్గ ప్రసాద్. రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆల యంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యే క పూజలు నిర్వహించారు. బెంగళూరు చెందిన చక్రవర్తి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శని వారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవ కాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

**- ఎం.జి రెడ్డి... శ్రీకాళహస్తిలో సుధీర్ రెడ్డి గెలుపే లక్ష్యం**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు సాగాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటేనే అటు రాష్ట్రం కానీ ఇటు శ్రీ కాళహస్తి నియోజక వర్గం గానీ అభివృద్ధిలో ముందుకు సాగుతుందని రేణిగుంట టిడిపి యువ నాయకులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశంలోనే సుమారు 60 లక్షల మంది ఒక రాజకీయ పార్టీ సభ్యత్వం సభ్యులు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీ రామారావు గారు అయితే తెలుగుజాతి ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపం చంద్రబాబునాయుడు అని కొనియాడారు. అటువంటి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడిచి పనిచేయడం తన స్ఫూర్తినిచ్చే బాధ్యత గా భావిస్తానని పార్టీ గెలుపు కోసం శ్రీ కాళహస్తి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పనిచేయడం ఆనందంగా ఉంది అన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి కుటుంబం పుట్టుక తో సంపన్న కుటుం బం మని డబ్బు మీద మోజు లేని, విద్యా వంతుడు, బొజ్జల సుధీర్ రెడ్డి. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని టిడిపి యువ నాయకుడు ఎంజీ రెడ్డి వ్యక్తం చేశారు.



# బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించండి

**- వైసీపీ మహిళ నేత బియ్యపు వాణి రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం 5వ వార్డు బహుదూర్ పేట నల్ల గంగమ్మ దేవస్థానం ప్రాంతంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీ వాణి రెడ్డి పర్యటించారు. ముందుగా బియ్యపు శ్రీవాణి రెడ్డికి 5వ వార్డుకు సంబంధించిన వైకాపా శ్రేణులు. కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల కురుక్షేత్రానికి ప్రజల సిద్ధం రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నకు తోడుగా ఉంటామన్న అక్క చెల్లెమ్మలు తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు,



దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలంకారి తలిశెట్టి మోహన్, దేవస్థానం బోర్డు సభ్యులు. వార్డు ఇంచార్జి బులెట్ జయశ్యాం రాయల్, వార్డు నాయకులు కొట్టే శరవణన్, రాజేష్, కొట్టే నరేష్, పత్తి మణి వెంకటేశ్వరులు, బలరాం, కేశవ, సురేష్, కుమార్,పగడాల రాజు,పత్తి మణి, ప్రకాశం పంతులు, కంఠ ఉదయ్, శ్రీకాళహస్తి మండల ఇంచార్జి వయ్యాల కృష్ణ రెడ్డి, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, పాలమంగలం రవి, చంద్ర,అప్పిని సుధాకర్, విజయకుమార్ రెడ్డి, శివ, పసల సుమతి, సాగిరా బీ, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, దీపిక, రూషేంద్ర మణి, భారతమ్మ, నాగమ్మ, కొణిదెల మాతయ్య, శివ యాదవ్, గరికపాటి చంద్ర, అస్లాం,మాలతి, భూలక్ష్మి,శ్రీను, ప్రభాకర్ వెంకటేశ్వరులు నాయుడు, సుబ్బు,సాయి యాదవ్, నాయకులు. స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ వైయస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బియ్యపు వాణి రెడ్డి

# పుంగనూరులో ప్రజాస్వామ్యం ఉందా?

**- రామచంద్రయాదవ్**
**- పుంగనూరు ప్రజలకు సూటిప్రశ్న**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో పర్యటించిన భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ చౌడేపల్లి, తెల్లనీళ్ళపల్లి, గడ్డంవారిపల్లి, పరికిదొనలో పర్యటిస్తూ, మాట్లాడుతూ జగన్, పెద్దిరెడ్డి ఐదేళ్లుగా అరాచకాలు, అవినీతికి పాల్పడ్డారని, ప్రశ్నించిన వాళ్ళపై తప్పుడు కేసులు పెట్టిస్తూ భయభ్రాంతు లకు గురిచేస్తున్నారని, పుంగనూరు నియోజక వర్గంలో ప్రజాస్వామ్యం ఉందాని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆరోపించారు. పుంగనూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని ఓడించటమే తన లక్ష్యమని రామ చంద్ర యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకున్నాడు. ప్రజలంతా తమను ఆదరించి గెలిపించాలని రామచంద్ర యాదవ్ కోరారు. తమ పార్టికి ఒక అవకాశం ఇస్తే ప్రతి రైతుకు ఒక పాడి ఆవును ఇస్తానని తెలియజేశారు. అంతేకాకుండా నియోజక వర్గంలోని ఆరు మండలాలలో మండలానికి ఒకటి చొప్పున పాలడైరీ ఏర్పాటు చేస్తామని,యువతకు ఉపాధికి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్లు రాష్ట్రాన్ని లూటి చేసి, రాష్ట్రంలో ఏమైనా మిగిలి ఉంటే దోపిడికి చేయడానికి ఇంకొక్కసారి అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని ప్రజలను మభ్యపెట్టే యోచనలో జగన్ ఉన్నారని మండిపడ్డారు. మంత్రి పెద్దిరెడ్డి బినామీల ఆధీనంలో షిర్డీ సాయి ఎలక్ట్రికల్ కంపెనీ పనిచేస్తోందని రామచంద్ర యాదవ్ ఆరోపించారు. గత ఐదేళ్లుగా ప్రాజెక్టలలో సీఎం జగన్ వేల కోట్ల రూపాయలు అవినీతికి,ఏకంగా ప్రాజెక్టుల నిర్మాణంలో గ్రీన్ ట్రిబుటల్ వందకోట్లు ఫైన్ వేసిందని, ఆరోపించారు.




## కొల్లాగుంట చెక్‌పోస్ట్ పరిశీలన

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కొల్లాగుంట చెక్ పోస్ట్ వద్ద చిత్తూరు పార్లమెంటు ఖర్చుల వివరాలు అధికారి శంకర్ ప్రసాద్ శర్మ శని వారం తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మే 13న జరుగనున్న శాసన సభ, పార్లమెంట్, నియో జకవర్గాలకు సంబంధించి ఎన్నికలు జరు గుతున్న నేపథ్యంలో ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించి పూర్తి నివేదికను వెంటనే సంబంధిత అధికారులకు అందించాలని అధికారులకు సూచించారు. తమిళనాడు సరిహద్దు ఏదైనా అక్రమ జరుగు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సునీత, అమ్మినబి, రెవిన్యూ అధికారులు పోలీసులు పాల్గొన్నారు.



## టీడీపీలోకి వలసలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో వైసీపీ నుంచి టిడిపిలోకి నాయకులు వలసలు బాట పట్టారు. ఇందులో భాగంగా శనివారం తిరుపతి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ సమీక్షంలో ఆమె నివాసం వద్ద జీవకోన 42వ వార్డుకు సంబంధించిన వైసీపీ నాయకులు గురవయ్య యాదవ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సుగుణమ్మ పార్టీ కండువాను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు దంపూరి భాస్కర్ యాదవ్, అన్నా రామకృష్ణ, శ్రీహరి నాయుడు, లక్ష్మిపతి నాయుడు, టిడిపికి సంబంధించిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గురవయ్య యాదవ్‌ను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న సుగుణమ్మ

# మేము సైతం- మన శ్రీకాళహస్తి కోసం

**- తెలుగు ప్రొఫెషనల్ వింగ్**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ప్రభుత్వ పరిపాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం ఐదేళ్లుగా అంధకారంలో జారిపోయిందని తెలుగు ప్రొఫెషనల్ వింగ్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రెసిడెంట్ మోహన్ లాల్ తెలిపారు. శనివారం సరస్వతి కండ్రిగ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు ప్రొఫెషనల్ వింగ్ వారు మాట్లాడుతూ... రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు రావాలన్నా, శ్రీ కాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి, చెంది శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపాడుకోవాలన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని మనకున్న ఒకే ఒక ఆయుధం ఓటు హక్కుతో బొజ్జల సుధీర్ రెడ్డిని అఖండ మెజారిటీ తో గెలిపించాలని సైకిల్ గుర్తు మీద మీ అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ విభాగ ,శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మరియు లోకేష్ , భాను, విష్ణు, మౌళి, పాల్గొన్నారు.



## టీడీపీ కళకళ... వైసీపీ వెలవెల

### : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి


తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వైసిపి కార్యకర్తలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తెలుగు దేశం పార్టీ లొకి వలసల కార్యక్రమం జరుగుతున్నది. శనివారం ఏర్పేడు మండలం వికృత మాల నుంచి పూల హేమాక్షి ఆధ్వర్యంలో 50 మంది టీడీపీలో చేరారు. శ్రీకాళహస్తి నియో జకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.

## ఘనంగా చంద్రప్రకాష్ జన్మదిన వేడుకలు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్ జన్మదిన వేడుకలు నగరం లోని స్థానిక టిడిపి రూరల్ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం ఘనం గా నిర్వహించారు. ఇందులో భాగంగా భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఇతర తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ గీర్వాణి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో మండలంలో అభివృద్ధి పనులు అయిన సీసీ రోడ్లు, భవనాలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఎనలేని కృషిచేసి మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో ముందంజ వేశారన్నారు. ఆమె మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మండల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశి కర్ బాబు, రఘు, తెలుగుదేశం చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్, కంద స్వామి, పెరుమాళ్, సహాదేవ, విజయ్, శరవణ, బాలకృష్ణ, వెంకటేష్, మునికృష్ణ పాల్గొన్నారు.

## గాలి భాను ప్రకాష్ గెలుపునకు విస్తృతంగా ప్రచారం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ 17వ వార్డు నెత్తం గ్రామం, వినాయకపురం, వినాయకపురం ఎస్టీ కాలనీ, ముద్దు కృష్ణాపురం, పుత్తూరు ఎన్జీవో కాలనీ, ఆర్టీసీ కాలనీ, పుత్తూరు దళితవాడ కాలనీ నందు నగరి నియోజవర్గం బిజెపి టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషీధ రాజు, టిడిపి చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య, చిత్తూరు పార్లమెంట్ ఓబీసీ అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి , కోలా సుధాకర్,జలకం సునీల్ కుమార్, నగిరి నియోజవర్గం జనసేన ఇన్చార్జ్ మెరుపులు మహేష్, టిడిపి పుత్తూరు మండల అధ్యక్షుడు జీవరత్నాయుడు, బిజెపి పుత్తూరు మండల అధ్యక్షుడు శ్రీధర్, టిడిపి నాయకులు యుగంధర్, ఆనంద్, ఎలుమలై, టిడిపి బిజెపి జనసేన నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజుల మద్దతు వైఎస్ఆర్సిపికే

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** ముదిరాజుల ఆశీర్వాదాలు వైఎస్ఆర్ సీపీకే, 2024 ఎన్నికల్లో శ్రీకాళహస్తి నుండి అఖండ మెజార్టీతో బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించుకుంటాం అని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. శ్రీకాళహస్తి ముదిరాజ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతు తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ముదిరాజు లందరూ వైఎస్ఆర్సిపితోనే ఉంటామని రానున్న 2024 ఎన్నికల్లో తమ వంతు ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి బియ్యపు మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీలు గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు వాల్లమ కన్నయ్య ముదిరాజ్, పునగని సుధాకర్, బోర్డు మెంబర్ భాస్కర్ ముదిరాజ్, సురేంద్ర బాబు, మస్తాన్, మాజి సర్పంచ్ గంగాధరం, జయ శంకర, షన్ముగం, రాజేష్, ముని ప్రసాద్, భూషణ్, నాగూర్, బాలా సుబ్రమణ్యం, జి వెంకటేష్, జి విజయ్ కుమార్, జి గోపాల్, సమాను నగూర్, శ్రీను,టీ శేఖర్, పరంధమయ్య, గురవయ్య, లక్ష్మణ్, హేమంత్, అనిల్, హేమ భూషణ్, ధర్మయ్య, అంజి, గిరి పాల్గొన్నారు.



## టీడీపీలో కొనసాగలేకనే వైసిపిలో చేరిక

- పార్టీలో ఎందుకు చేరామా అనిపించింది!
- సాయినగర్ ఎంపీటీసీ వినోద్ కుమార్
- తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్న వినోద్ కుమార్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** అనివార్య కారణాల తో వైసిపిని వీడి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరాను.. ఆ తరువాత తెలిసింది టిడిపిలో ఎందుకు చెరామా అనిపించేలా వారి వ్యవహార శైలి, పార్టీ సిద్ధాంతాలు ఉన్నాయని సాయినగర్ ఎంపీటీసీ వినోద్ కుమార్ ఆరోపించారు. శనివారం తుమ్మల గుంట నివాసం వద్ద తుడా చైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. టిడిపిలో కొనసాగలేకనే తిరిగి వైఎస్ఆర్సీపీ చేరానని వినోద్ కుమార్ అన్నారు. పార్టీని వీడి, తిరిగి పార్టీలోకి వచ్చేందుకు సహృదయంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నాలో ఊపిరి ఉన్నంత కాలం వైఎస్ఆర్సీపీలోనే కొనసాగుతానని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. టిడిపి చేరిన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తిరిగి వచ్చేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో వైఎస్ఆర్సీపీ పట్ల విశ్వాసంతో వచ్చే వారికి పార్టీ తలుపులు ఎప్పటికీ తెరిచి ఉంటాయని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిగురువాడ సర్పంచ్ ప్రదీప్ రెడ్డి, శ్రీరాములు, తులసి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల పరిధిలోని నెల్లూరు పల్లి కొత్తపాలెం వద్ద గడ్డిమోపులతో వెళుతున్న లారీకి విద్యుత్ తీగల తగలడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగి గడ్డిమోపులు దగ్నమయ్యాయి. మంటలు ఎక్కువ కావడంతో స్థానికులు కోట అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేశారు. లారీ కాలిపోకుండా, ఆస్తి నష్టం జరగకుండా కాపాడారు. ఈ కార్యక్రమంలో అగ్నిపాపక శాఖ అధికారి హరీష్, సిబ్బంది పాల్గొని ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించారు.



## వైయస్సార్ పార్టీలోకి వలసలు
## ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం - అక్కుర్తి గ్రామస్తులు


వైయస్సార్ పార్టీలో చేరుతున్న టిడిపి కార్యకర్తలు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామ హరిజనవాడ టీడీపీ నాయ కులు 30 కుటుంబాలు తాటిపర్తి భాను రెడ్డి, పసల హనుమంతు రావ్ ఆద్వర్యంలో వైకాపా తీర్థం పుచ్చు కున్నారు. వైకాపాలో చేరిన వారు కొప్పల గంగా రామయ్య, కొప్పల గురవయ్య, తొణతి నరసింహ, మోడెం గంగయ్య, వెంకయ్య, సురేష్, మేకపిల్ల గిరి, వెదం మంగయ్య, వెదం కృష్ణయ్య తదితరాలకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి వైయస్సార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కృష్ణయ్య, సుబ్బరామయ్య, రమేష్, మురగయ్య, హనుమంతు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని ఒక్క అవకాశమిచ్చి ఎమ్మెల్యేగా ఆదరించాలని వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి చెల్లెళ్లు ప్రదీప్ గాంధీ అన్నారు. కార్వేటినగరం మండలం కృష్ణాపురం, అమ్మపల్లి, పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేశామని, రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరెన్నో మరెన్నో అభివృద్ధి పనులు చేపడతామని వారు ఓటర్లను తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి వైయస్సార్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి, ఎంపీపీలతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీటీసీ సభ్యులు రాధిక ధనంజయ రెడ్డి, దివ్య నందిని, శోభన్ బాబు, రవి, మాజీ కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు చందు రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చల్లాబాబుకు ఒక అవకాశమివ్వండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దకొండామర్రి గ్రామ పంచాయతీ కోటూరు, నాగిరెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) మండల నాయకులు ప్రతి ఇంటింకి వెళ్లి కరపత్రాలను ఇస్తూ, తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ ఈసారి పుంగనూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామ చంద్ర రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని,తెలుగు దేశం, జనసేన, బి.జే.పి ఉమ్మడి అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూ వివాదంలో మీడియా పేరుతో దాడి

### - ఘర్షణకు దిగిన ఇరువర్గాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఓ స్థలానికి సంబంధించిన భూ వివాదంలో మీడియా పేరుతో మంగళం పరిధిలోని మిట్ట గాంధీపురంలో ఈ సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ వివాదం మాటలతో మొదలై ఘర్షణకు దారి తీసింది. ఈ వర్షంలో మిట్టగాంధీపురంకు చెందిన 15 మంది గ్రామస్తులు గాయపడి తిరుపతి రూయా ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లారు. గ్రామస్తులు అశోక్, చంద్రబాబు సమాచారం మేరకు 1981లో మా మిట్ట గాంధీపురం గ్రామ పరిధిలోని మంగళం గ్రామ లెక్క దాఖలా సర్వే నంబర్ 78లోని 2బి1, 2బి4లో గల కాలువపోరంబోకు, అనాదీనం భూమి ఎకరా స్థలం ఉంది. గ్రామస్తుల విన్నపం మేరకు ఈ భూమిని గ్రామస్తులే అనుభవించుకొనేల అప్పటి అధికారులు పట్టాలను మంజూరు చేశారు. ఇన్నాళ్ళుగా ఈ భూమి ఖాళీగానే ఉంది. దీన్ని గమనించిన కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. శనివారం సదరు భూమిని పట్టాలు కలిగి ఉన్నామని సామాజిక మీడియా వ్యక్తిగా చెప్పబడే హేమాద్రి అనే వ్యక్తి, మంగళం అంబేద్కర్ కాలనీకి చెందిన నిర్మల, ఆమె తమ్ముడు శీను మరి కొంతమంది కలిసి జెసిబి అంతరాలతో భూమిని చదును చేయడానికి ప్రయత్నం చేశారన్నారు. దీనిని గమనించిన గ్రామస్తులం అందరం కలిసి వారి ప్రయత్నాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా వారు భౌతిక దాడులకు తెగబడి గ్రామస్తుల్లో 15 మందిని గాయపర చారన్నారు. ప్రథమ చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్‌కు వచ్చామన్నారు. ఈ ఘటనపై పోలీసు వారికి ఫిర్యాదు చేస్తున్నామన్నారు.



# 'చంద్రగిరి'లో గేమ్ చేంజర్ 'డాలర్స్' దివాకర్ రెడ్డి

- దివాకర్ రెడ్డి చేరికతో టిడిపికి మెండుగా గెలుపు అవకాశాలు..
- యువత ఫాలోయింగ్ ఉన్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ 'డాలర్స్'
- టిడిపిలో దివాకర్ రెడ్డి చేరడంతో... చతికిల పడిన వైసిపి..
- దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా టిడిపిలో చేరికలు..
- ఈసారి చంద్రగిరి కోటలో టిడిపి జెండా ఎగురు వేస్తాం..
- డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి. దివాకర్ రెడ్డే



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో చంద్రగిరి నియోజకవర్గానికి ఎంతో చారిత్రాత్మకత ఉంది. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామం ఉన్న చంద్రగిరి నియోజకవర్గం. ఈ నేపథ్యంలో చంద్రగిరి టిడిపి టికెట్ ఆశించి చివరి నిమిషంలో అధినేత చంద్రబాబు నుండి పిలుపు రావడంతో శాంతించి ఎట్టకేలకు గత నెల 11 వ తేదీన చంద్రబాబు సమక్షంలో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. డాలర్స్ దివాకర్ రెడ్డికి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రస్థాయిలో సముచిత స్థానం కల్పిస్తానని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

**'డాలర్స్' చేరికతో ఊపందుకున్న టిడిపి....**

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడంతో చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత ఊపందుకుంది. ఆయన చేరికతో ఈసారి చంద్రగిరిలో టిడిపి గెలుపొందడం ఖాయమని నియోజక వర్గ ఓటర్లు చెబుతున్నారు. డాలర్స్ దివాకర్ రెడ్డి సొంత మండలమైన తిరుపతి రూరల్‌తో పాటు రామచంద్రపురం, చిన్నగొట్టిగల్లు, పాకాల మండలాలలోని యువతలో మంచి ఫాలోయింగ్ ఉన్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డాలర్స్ దివాకర్ రెడ్డి అని నియోజకవర్గ ప్రజలు చెప్పకనే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన చేరికతో నియోజకవర్గంలో వైసిపి గెలుపు నల్లేరు మీద నడకే అని చెప్పవచ్చు. గతంలో 2014, 2019 ఎన్నికలలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. ఈసారి ఎలాగైనా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఓడ కొట్టాలని, అదే పార్టీలోని ద్వితీయ శ్రేణి నాయకులంతా కంకణం కట్టుకున్నట్లు తెలిసింది. ఇదే సమయం లో దివాకర్ రెడ్డి టిడిపిలో చేరడంతో వైసీపీలో ఉన్న అసంతృప్తి నేతలను, యువతను తన వైపుకు తిప్పుకొని టిడిపిలోకి భారీగా వలసలు వచ్చేలా వ్యూహాలు రచిస్తూ టిడిపి లో దివాకర్ రెడ్డి తనకంటూ గుర్తింపును తెచ్చుకుని, ఇప్పటికే పార్టీ పెద్దల దృష్టిలో పడ్డారు.

**20 ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో 'డాలర్స్' ...**

డాక్టర్ సి. దివాకర్ రెడ్డి డాలర్స్ గ్రూప్ రియల్ ఎస్టేట్ సమస్తను ప్రారంభించిన నాటినుండి గత 20 ఏళ్లుగా చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలలో సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించడంతోపాటు యువతను సన్మార్గంలో నడిచేలా అవగాహన కల్పించడంతో పాటు ఆలయాల నిర్మాణాలకు, జాతరలు, పలు శుభకార్యాలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయారు. మరోపక్క డాలర్స్ రియల్ ఎస్టేట్ సంస్థను ప్రారంభించి నమ్మకానికి మారు పేరుగా వ్యాపార రంగంలో తనకంటూ అన్ని వర్గాల ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని పదిలపరుచుకున్నారు. ఏది ఏమైనా దివాకర్ రెడ్డి టిడిపిలో చేరడంతో చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలలోని వైసిపి నాయకుల్లో ఓటమి తప్పదనే గుబులు మొదలైందని నియోజకవర్గ ప్రజలే బహిరంగంగా చెప్పుకుంటున్నారు.



**'డాలర్స్' ఆత్మీయ సభతో గెలుపు ఖాయం అంటున్న మేధావి వర్గం...**

ఈనెల 21వ తేదీన డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలూరు క్రాస్‌లో 5,000 మందితో సమావేశం పెట్టి విజయవంతం చేశారు. ఆత్మీయ సమావేశం నిర్వహించడంతో వైసిపి అసంతృప్తి లీడర్లు, ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులంతా టిడిపిలో డాలర్స్ దివాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిపోయారు. దీంతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విజయం ఖాయమనే పలువురు మేధావులు, విద్యావంతులు చెబుతున్నారు. దివాకర్ రెడ్డి గత నెలలో పార్టీలో చేరినప్పటి నుంచి చంద్రగిరి, శ్రీకాళ హస్తి నియోజకవర్గంలలో టిడిపిలోకి వలసలు దివాకర్ రెడ్డి సమక్షంలో జోరు అందుకున్నాయి. ఏది ఏమైనా వచ్చే ఎన్నికలలో వైసిపి ఓటమి చెందడం ఖాయమని ఇప్పటికే ఆ రెండు నియోజకవర్గాలలోని అన్ని మండలాలలో ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. పులివర్తి నాని గెలుపులో కీలకంగా వ్యవహరించబోతున్న డాలర్స్ దివాకర్ రెడ్డికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మరో రెండు నెలల్లో రాష్ట్రస్థాయిలో సముచిత పదవి కల్పిస్తారని ఆ రెండు నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.

**చంద్రగిరి కోటపై టిడిపి జెండా ఎగురవేస్తాం...**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటం, చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజక వర్గాల్లో ఆక్రమణలు, భూకబ్జాలు, భూదందాలు ఎక్కువ కావడంతో చెవిరెడ్డి కుటుంబానికి, శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదన్‌కు ఈ సారి గెలుపు అంత సులువుకాదు. చంద్రగిరి కోటపై టీడీపీ జెండాను ఎగురవేసి తమ పార్టీ అధినేత చంద్రబాబుకు కానుకగా ఇస్తామని, టిడిపి విజయాన్ని ఎవరు ఆపలేరని దివాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## రేపు పోస్టల్ బ్యాలెట్‌కు రాష్ట్ర సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి

**- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్: ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్‌కు రేపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు సదరు దరఖాస్తులను పక్కాగా తయారీతో సమర్పించాలని సదరు పోస్టల్ బ్యాలెట్ లను భద్రత నడుమ జిల్లాకు తీసుకు రావాల్సి ఉంటుందని సంబంధిత అధికారులకు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు... పోస్టల్ బ్యాలెట్ సౌకర్యరకు అందిన దరఖాస్తు పత్రాల పరిశీలనను తనిఖీ చేసి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారికి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సమర్పించిన పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులను జిల్లాల వారీగా, నియోజక వర్గాల వారీగా



విభజించి రేపు సిఈఓ, వెలగపూడి కార్యాలయం నందు సమర్పించాల్సి ఉంటుందని, సదరు ఉద్యోగుల బ్యాలెట్‌ను భద్రత నడుమ తిరుపతి జిల్లాకు తీసుకురావాల్సి ఉంటుందని సంబంధిత అధికారులకు సూచించారు. సదరు ఇతర జిల్లాలో ఓటు కలిగి తిరుపతి జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును మే నెల 5, 6 తేదీలలో ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్, బాలాజీ కాలనీ నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిణి సుశీల దేవి,సిబ్బంది పాల్గొన్నారు.

## బాలయ్యకు గూడూరులో ఘన స్వాగతం

- వెయ్యి బైక్‌లతో ఎన్డీయే కూటమి ర్యాలీ
- బైక్ ర్యాలీకి సిద్ధంగా ఉన్న కార్యకర్తలు

**గూడూర్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం నాయకుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా గూడూరుకు విచ్చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు రెండవ పట్టణంలోని కోర్టు సెంటర్లో భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. వెయ్యి బైక్ లతో కోర్టు సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. జీఎస్. రాయులు సెంటర్, వివేకానంద రోడ్డు, రైల్వే స్టేషన్ మీదుగా బైక్ ర్యాలీ టవర్ క్లాక్ సెంటర్ కు చేరుకుంది. బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్, ఎన్నికల పరిశీలకులు షేక్. కరీముల్లా, తానంకి నానాజీ, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్, వాటంబేటి శివకుమార్ తదితరులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో రోడ్ షో నిర్వహించారు. వాహనం అగ్రభాగాన వెయ్యి బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు.



## ఇంటింటికి సంక్షేమం పంచిన జగనన్నకు ఓటేయండి: ఎమ్మెల్యే సంజీవయ్య

**నాయుడుపేట మేజర్ న్యూస్:** ఇంటింటికి సంక్షేమం పంచిన జగనన్నను ఆదరించి,ఆశీర్వదించాలని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓజిలి మండలంలో రావి పాడ, ఆర్మేని పాడు,గుర్రంకొండ, సగుటూరు, కర్రబల్లవోలు, పున్నేపల్లి, నెమల్లపూడి, గద్దగుంట గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీల కతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని అభ్యర్థించారు.దుష్ట చతుష్టయం ఎన్ని కుట్రలు పన్నినా పేదలకు మంచి చేసిన జగన్‌ను ఆశీర్వదించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని,ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కిలివేటికి ప్రతి గ్రామంలో అడుగ డుగునా జననీరాజనాలు పలికారు. పూల వర్షం కురిపిస్తూ,గజమాలతో సత్కరించి, స్వాగతం పలికారు.పేద, సామాన్య,మధ్యతరగతి,అన్ని సామాజిక వర్గాల వారికి లబ్ధి చేకూర్చిన జగన్మోహన్ రెడ్డికి అండగా



ఎన్నికల కురుక్షేత్రానికి మేమంతా సిద్ధమంటూ భరోసా ఇచ్చారు. ఆయా గ్రామాల్లో ప్రచారంలో జోరు పెంచి, నాయకులు, కార్యకర్తలలో జోష్ నింపారు. నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ప్రచార కార్యక్రమంలో జై జగన్ జైజైజగన్, ఫ్యాను గుర్తుకే మన ఓటు, కిలివేటి సంజీవయ్య నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో నిలిచారని, రాబోయే ఎన్నికల్లో 175 సీట్లు ఖాయమన్నారు. ప్రతిపక్షాలు ప్రజా సంక్షేమం తప్ప పొత్తులు, కులసమీకరణలపై ఆధారపడి రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, ఎవరు విశ్వసనీయులో ప్రజలకు అర్థమవుతుందన్నారు. జగనన్న పాలన నిజాయతీ, నిబద్ధతతో సాగిందని, చంద్రబాబు పాలన మోసం, వంచనతో జరిగిందని గుర్తు చేశారు. తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ మద్దెల గురుమూర్తిని, సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య అనునన్ను గెలిపించాలని అయన విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేలా చైతన్యం రావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఓజిలి మండల నాయకులు నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి శ్రేణులు , ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



# ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఇంటింటి ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్, ఉచిత విద్య, ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారంటీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఎమ్మెల్యే అభ్యర్థి హస్తము గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అదేవిధంగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి జగపతికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు మండలంలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని కాంగ్రెస్ పార్టీ గెలుపు పొందని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం మ్యానుఫ్యాక్చర్ లో ఇచ్చిన హామీల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు మోసం చేశారన్నారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మారుసాని గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారెడ్డి శివారెడ్డి, యుగంధర్ రాజు ,ప్రకాష్ రాజు, చిరంజీవి రెడ్డి, భూపతి రెడ్డి, సంజీవరెడ్డి, వరదరాజు రెడ్డి, ధరణి కుమార్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సారూ.. చర్యలు తీసుకోండి 03



GRAMEENA AGRO RE CONSTRUCTION DEVELOPMENT SOCIETY
Administrative Office
VUTTARADI HARI PRASAD
Founder& President
Residence Address : D.No. 2-27A, Charala Post & Village Chowdepalli Mandal, Chittoor District, Andhrapradesh - 517257, INDIA.

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో గల శబరీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గోడౌన్ వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే 40 రూపాయలు అధికంగా విక్రయిస్తున్నారు.అంతే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలలో 900రూపాయలకు విక్రయిస్తున్నారు.ఇది ఏమిటని ఎవరైనా ప్రశ్నిస్తే ఇష్టంగా ఉంటే తీసుకో లేకపోతే పో అంటూ మాట్లాడుచున్నారు. ఎన్ని పత్రికలలో వార్తాకథనాలు వచ్చిననూ ఎటువంటి లాభం లేదు. వెంటనే పౌరసరఫరా అధికారులు ఈ ఏజెన్సీ ని సందర్శించి, వినియోగదారులతో విచారణ చేసి, గ్యాస్ ఏజెన్సీ ని రద్దు చేయాలని గ్రామీణ ఆగ్రో రీకన్స్ట్రక్షన్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉత్తరాది హరిప్రసాద్ తెలిపారు.ఈ సందర్బంగా ఆయన చౌడేపల్లి తశీహల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించాడు. అలాగే ఒక పత్రిని జిల్లా కలెక్టర్ చిత్తూరు వారికి కూడా సమర్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

## సంక్షేమ పథకాలలో సారధి జగన్మోహన్ రెడ్డి

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** నవరత్నాలు. సంక్షేమ పథకాల రథసారథి. వైయస్ జగన్మోహన్ రెడ్డికి రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరుగుతుంది. ఎన్నికలలో ప్రచారంలో భాగంగా శనివారం రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డి,ని గెలిపించాలని ఎమ్మెల్యేగా మేరీగా మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని 24వార్డు ఇందిరా నగర్ లో ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. మాజీ కౌన్సిలర్ నర్సన,, యూత్ ప్రెసిడెంట్ వినోద్,శ్రీనాథ్, మురళి,,సుబ్రహ్మణ్యం శ్రీనివాసులు రెడ్డి,పూర్ణ,,సురేష్ ఇసల్ల, బాల, తిరుమల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్డీఏ కూటమిని గెలిపించాలి

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఎన్డీఏ కూటమిని గెలిపించాలని గూడూరు నగర బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు కోరారు. శనివారం గూడూరు నగర బిజెపి అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో , బిజెపి నాయకులతో కలిసి గూడూరు రెండో పట్టణ నర్సింగరావుపేట, సున్నపుపబట్టి వీధి, ఎస్ ఆర్ ఏ సినిమా హాల్ సెంటర్లో గడపగడపకు ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అమలపరిచిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం నగర అధ్యక్షులు మాట్లాడుతూ మే నెల 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద రావు గుర్తు కమలం మీద, అదే విధముగా ఎన్డీఏ కూటమి బలపరిచిన గూడూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పాశింసునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఎన్డీఏ కూటమి అయిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతారని హామీ ఇచ్చారు. అదేవిధంగా గూడూరు పట్టణ శివారులోని గాంధీ నగర్ లో గూడూరు టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జి జీవి నాయుడు ఆధ్వర్యంలో గూడూరు టౌన్ గాంధీనగర్లో, ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి



పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లివరప్రసాద రావును, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ లను భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యువ బిజెపి నాయకులు మధిర సునీల్ కుమార్, గూడూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికలు సురేష్, ఉపాధ్యక్షులు రావుల శీనయ్య గౌడ్, టౌన్ కార్యదర్శులు గుంజి ప్రేమ్ సుందర్, చిట్టి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి హామీని నేరవేర్చాం.. జగనన్నను ఆశీర్వదించండి

## - వైసీపీ సీనియర్ నేత నాగరాజారెడ్డి

**సోమల, మేజర్ న్యూస్:** 2019 మెనిఫెస్టో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చాం అని మరోకసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత నాగరాజారెడ్డి కోరారు.శనివారం మండలంలోని పెద్ద ఉప్పరపల్లెలో పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మే 13 న జరిగే ఎన్నికల రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించారు.ఎస్ నడింపల్లెలో వైస్ ఎంపీపీ ప్రభాకర,సర్పంచ్ వెంకటరమణ, సీనియర్ నేతలు బెంగళూరు సాంబయ్య, నంజంపేటలో సర్పంచ్ వెంకట రెడ్డి,ఎంపీటీసీ జిన్నా,మాజీ ఎంపీపీ ఝాన్సీలక్ష్మీ, ఖయ్యూం,హరినాథ్ ఆధ్వర్యంలో



ఎన్నికల ప్రచారం నిర్వహించారు . కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గంగాధరం,నేతలు గణపతి,మస్తాన్ వలీ,జిలానీ,బషీర్,మను,రత్నా యాదవ్,రాంరాజ్,అంజాద్, మహబూబ్ బాషా, పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ విధానంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు...

## - వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ శామ్యూల్

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలో రైతులు సేంద్రీయ ఎరువుల వాడుక విధానంలో అన్నదాతలకు అనేక లాభాలు ఉన్నాయని సూళ్లూరుపేట వన్య ప్రాణి విభాగం డి ఎఫ్ ఓ సామ్యూల్ వెల్లడించారు. శనివారం నేలపట్టు పక్షుల కేంద్రంలో ఏర్పాటుచేసిన" సేంద్రియ వ్యవసాయ రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు మనం అవలంబిస్తున్న రసాయనిక ఎరువుల వాడుక విధానానికి స్వస్తి పలికి, కృత్రిమ సేంద్రియ ఎరువులు వాడకంతో ఎన్నో లాభాలు ఉన్నాయనిసూచించారు.ప్రతి రైతు నేడు వాడే రసాయనిక ఎరువుల ద్వారా భూమి సారవంతం తగ్గిపోయి, భూమిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా అత్యధిక దిగుబడులు ఆశించి అధిక మొత్తంలో రసాయనిక ఎరువులు పిచికారి చేయడంతో మనం, మన ఆరోగ్యం పలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. భూమి సారవంతంగా ఉండాలన్నా, కల్తీ లేని ఆహార పదార్థాలు పొందాలన్నా మనందరం సేంద్రియ ఎరువుల వాడక విధానాన్ని అవలంబించాలనిఆయన రైతులకు సూచించారు. నాటి రోజులతో పోలిస్తే నేడు మనం ఎదుర్కొంటున్న పలు రకాల ఆరోగ్య సమస్యలే సాదృశ్యం అన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి అనిత మాట్లాడుతూ వ్యవసాయ సాగులో ఏ రకమైన ఎరువులు పరిమితిని మించి అత్యధిక దిగుబడులు ఆశించి పంటపై పిచికారి చేయడం వంటివి మానుకోవాలని తెలిపారు. సేంద్రియ ఎరువుల వాడుక విధానం అన్ని విధాల శ్రేయస్కరమని తెలిపారు. భూమి సాంవంతానికి రైతులు పశువులపేడ, పలు రకాల ఆకులు అలుములను భూమిలో వేస్తే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు. అంతేకాకుండా



చీడపీడల నివారణకు రసాయనిక మిశ్రమాలతో కూడిన మందులు వాడకం బదులు పలు రకాల ఆకులుతో తయారు చేసుకున్న కషాయాలు సత్ఫలితాలు ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు వక్తలు రైతు అవగాహన సదస్సులు వారి విలువైన సూచనలు చేశారు. అదేవిధంగా నేలపట్టు పక్షుల కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలైన నేలపట్టు, మైలాంగం, ముచ్చలగుంట గ్రామస్తులు పలు సమస్యలను డి ఎఫ్ ఓ దృష్టికి తెచ్చారు. ప్రధానంగా వేసిన వరి సాగుకు సాలీనా చెరువు నుండి నీరు రాకపోవడంతో ఆఖరు దశలో వేసిన పైర్లు ఎండిపోయి నష్టపోవడంతో ప్రత్యామ్నాయ నీటి వనరులు చూపించాలని కోరారు. గ్రామాల్లో గతంలో వేసిన నీటి కొళాయిలు సక్రమంగా నీరు రాకపోవడంతో వాటి ద్వారా అన్నిటి సరఫరా చేయాలన్నారు. ప్రధానంగా పూల తోట రైల్వే గేట్ నుండి నేలపట్టు రైస్ మిల్ సెంటర్ వరకు అంధకార సమస్యను తీర్చేందుకు సోలార్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. పొలాల్లో వేసిన బోర్లు రిపేరు చేసి నీరు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్,ఆర్,ఓ భాస్కర్ రెడ్డి, వైల్డ్ లైఫ్ సిబ్బంది బాలయ్య, శ్రీనివాసులు, రాజేశ్వరి, బాబు, బాలకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడి అనిత, ఏవోలు కవిత, జ్యోతిర్మయి, గైడ్ హుస్సేన్ బాబు, పలు గ్రామాల రైతులుపాల్గొన్నారు.

## ఆన్‌లైన్ శిక్షణ తరగతులు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2023-24 విద్యాసంవతసరా నికి వివిధ కోర్సుల్లో ప్రవేశం తీసుకున్న 200 మంది విద్యార్థు లకు జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ద్వారా వారం రోజులు పాటు శిక్షణ




తరగతులు శనివారం ప్రారంభి ంచారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కర్ణాటక తమిళనాడు ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి విద్యార్థులు డిస్టెన్స్‌లో ప్రవేశం తీసుకున్నారు. ఈ శిక్షణా తరగతుల ప్రారం భోత్సవ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి ప్రారంభించారు. విసి మాట్లాడుతూ ఎవరైతే ప్రత్యక్షంగా విద్యను అభ్యసించడానికి అవకాశం లేదో ప్రత్యేకించి ఉద్యోగులు గాని, పెద్దవారు గానీ, లేదా ఇతర ఇతర సమస్యలతో ఉన్న వారందరూ కూడా ఈ డిస్టెన్స్ కేంద్రం ద్వారా సంస్కృతంలో ఉన్నటువంటి గ్రంథాలను చక్కగా చదువుకొని ముందుకు వెళ్లాలంటే సతసంక ల్పంతో విశ్వవిద్యాలయంలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించా మన్నారు. తద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొంది తద్వారా వివిధ శాస్త్రాలలోని జ్ఞానసంపాదన కు ఇది చక్కని అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సాహిత్య ఆచార్యులు ప్రొ.సి.రంగనాథన్ సమక్షంలో ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ భరత్ భూషణ్ రథ్, డిస్టెన్స్ విభాగంలోని అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## టిడిపి దళిత ఆత్మీయ సమ్మేళనం

**కోట, మేజర్‌న్యూస్:** కోట పట్టణ కేంద్రంలో ఆదివారం దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరు మూరు మురళి , మండల పార్టీ ఉపాధ్య క్షుడు మగ్రి అనిల్ సంయుక్తంగా పేర్కొ న్నారు. వారు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డి



నివాసం నందు దళితుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని మండలంలోని దళిత టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని దళిత ఆత్మీయ సమ్మేళనం ను విజయవంతం చేయాలని వారు కోరారు.

## టీడీపీ జెండా నా బిడ్డ తొక్కాడన్నది అవాస్తవం

**కాణిపాకంలో ప్రమాణానికైనా సిద్ధం**

**నర్సింగాపురం సింగల్ విండో అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 25వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద నామినేషన్ ప్రక్రియలో జరిగిన సంఘటనలో టిడిపి జెండా నా బిడ్డ తొక్కేడన్నది అవాస్తవమని, కావాలని తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాపై ఆరోపణలు చేస్తున్నారని నరసింగాపురం సింగల్ విండో అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి వెల్లడించారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఆపద సమయాల్లో అండగా ఉన్న వ్యక్తి అని, ఆయన అభ్యర్థిత్వాన్ని కోరుకున్నారు కాబట్టే 2019 ఎన్నికల్లో 43 వేల ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపించారన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి 50వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈఆర్వో కార్యాలయం వద్ద 100 మీటర్లు ఆంక్షలు దాటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాలేదా అని ప్రశ్నించారు. అవకాశవాద రాజకీయాలు చేయడం ఇకనైనా పులివర్తి నాని మానుకోవాలని సూచించారు. వైసీపీని వాడుకున్న వారే ఈరోజు తెలుగుదేశం పార్టీకి వెళ్తున్నారని, పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నికిలేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మురళి, కుమార ఆచారి తదితరు లు పాల్గొన్నారు.




## జగనన్న సంక్షేమ పథకాలే మధుసూదన్ రెడ్డి విజయానికి శ్రీరామరక్ష

**అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు మాడవీధుల్లో 23, 24, 25 వార్డ్ లో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షు లు అంజూరు తారక శ్రీనివాసులు మరియు వైయ స్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి అభ్యర్థి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం భాగంగా నాలుగు మాడవీధుల్లో 23 24 25 వార్డులలో నాలుగు మాడ వీధుల్లో ఉన్న వర్తకు లు అందర్నీ కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా అందర్నీ కలిసి పీపు మధుసూదన్ రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల్సి ందిగా కోరడమై నది. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా పలక రిస్తున్నారు. అయోధ్యలో ఏ విధంగా ఉన్నాయో స్ట్రీట్ లైట్లు శ్రీకాళహస్తిలో కూడా అద్భుతమైన స్ట్రీట్ లైట్ల ను ఆధ్యాత్మిక వాతావరణంని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డికి నాయ కత్వంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు ఇక్కడ ఈ విధమైన ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఎప్పు



ప్రచారం నిర్వహిస్తున్న దేవస్థానం చైర్మన్

డు లేని విధంగా 12 సంవత్సరాలు ఒకసారి జరగా ల్సిన కుంభాభిషేకాలు ఆగిపోయి ఉంటే 16 దేవాల యాలుకు కుమ్మాభిషేకం నిర్వహించామని తెలియ జేశారు. ఇంకా 8 దేవాలయాలు పనులు పూర్తి చేసు కుని కుంభాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవాలయాలకు సంబంధించి ప్రతిదీ కూడా అభివృద్ధి పనులు తీసుకురావడం గిరిప్రదక్షిణ రోడ్డు వైభవం గా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారని తెలియ జేశారు. అదేవిధంగా గిరిప్రదక్షిణ రోడ్డు ఇరువైపుల సుమారు పదివేల చెట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం స్వామి అమ్మవార్ల రథోత్సవం రోజు విద్యుత్ తీగలు ఇబ్బందికరంగా ఉంటుంది. రథోత్సవం జరిగే సమయంలో నాలుగు మాడా వీధులు ప్రజలకు విద్యుత్ అంతరాయం కలక్కుండా అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం కూడా తీసుకువచ్చామని తెలియజేశారు. 30 సంవత్సరం లో ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా ఈ విధమైన అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టర్ ని తీసుకు రాలేదని తెలిపారు. బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి నాయకత్వంలో ఏర్పాటు చేశామని చెప్పారు అదే విధంగా ఇందు స్మశాన వాటిక రెండున్నరకోటితో ఆటోమేటిక్ బర్నింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేశారని తెలియజేశారు. మరియు తిరుపతి జిల్లా ఏర్పడిన తర్వాత శ్రీకాళహస్తికి ఆర్డిఓ ఆఫీస్ తీసుకొచ్చే దాంట్లో శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎంతో కృషి చేసి శ్రీకాళహస్తి ఆర్డిఓ ఆఫీస్ ని తేవడం జరిగింది. అదేవిధంగా శాసనసభ్యులు ఎన్నికైన వెంటనే శ్రీకాళహస్తి మున్సి పాలిటీని గ్రేట్ వన్ మున్సిపాలిటీకి తీసుకువచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు 25 వ ఇంచార్జ్ ఉత్తర శరవన్ కుమార్, అంజూరు వెంకటేష్ బాబు, కొండూరు నరసింహులు, పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, రాము గుప్తా, మొగరాల గణేష్, షేక్ సిరాజ్ భాష, పీఎం చంద్ర, కొల్లూరు హరినాథ్ నాయుడు,పుట్టం రాజా ముదిరాజ్, శ్రీవారి సురేష్, శ్రీనివాసులు,ఆశ కిరణ్, షేక్ జిలాని భాష, సురేష్, హరి, పులి రామచంద్రయ్య, షేక్ ఫరీద్,హంస మనోహర్, ఎంఆర్ మురళి యాదవ్, ముని రెడ్డి,అస్లాం, మైనంపాటి మస్తాన్, సునీత సింగ్, బిందు, బలరాం, ధన, కళ్యాణ్,, వేలూరు రమేష్, రఫీ, షేక్ షఫీ, సుధీర్, ప్రసాద్, ఈశ్వర్ సాయి, మనోజ్, వంశీ, వినోద్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీయ విద్యతో యువత ఉజ్వల భవిత

**- వాళ్ల లక్ష్యాల సహకారానికి ఇండో క్యాన్ సహకారం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహి ంచాలని కలలుగని యువతకు విదేశీయ విద్య ఉజ్వల భవిష్యత్తు నిస్తుందని పలువు రు వక్తలు తెలియజేశారు. విదేశీయ విద్యను ప్రోత్సహిస్తూ ఇండో క్యాన్ ఆధ్వర్య ంలో శనివారం ఓ ప్రైవేట్ హోటల్లో




యువతకు వారి తల్లిదండ్రులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. వక్తులుగా సైకాలజిస్ట్ వనజ, అట్లాంటిస్ వరల్డ్ స్కూల్ డైరెక్టర్ కేఆర్ అనురాధ గోపాల్, హైకోర్టు న్యాయవాది గోపాల్ హాజరై ప్రసంగించారు. నేటి ఆధునిక సమాజంలో యువత విదేశీ విద్యను అభ్యసించడానికి ఎంతో ఉచ్చుకత చూపుతున్నాం న్నారు. అలాంటి విద్యార్థుల నమ్మకాన్ని నిజం చేసే దిశగా కన్సల్టెన్సీ ఇండో ఖాన్ కృషి చేస్తుందన్నారు. నేటి యువత తమలక్ష్య సాధనకు సరైన మార్గాన్ని, సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రధానమన్నారు. అందుకు తగిన ఏకైక కన్సల్టెన్సీ ఇండో క్యాన్ అని వారు అందించే ప్రోత్సాహాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. విదేశీయ విద్యతో తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్ష కలిగిన యువతకు తగు సూచనలు అందించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. విదేశీయ విద్యను ప్రోత్సహించడం మనందరి బాధ్యతని సూచించారు. ప్రవాస భారతీయులు డాక్టర్ ముక్కు తులసి కుమార్ మాట్లాడుతూ విదేశాల లో చదవాలన్న కోరిక ఉన్న ప్రతి ఒక్కరూ సరైనటువంటి కన్సల్టెన్సీ ని ఎంచుకోవడం ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండో క్యాన్ సంస్థ సీఈవో జేమ్స్ కొరియా కోస్, జిహెచ్ సంస్థ హారిక, జ్ఞానేశ్వర్, పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 13 మంది వలంటీర్లు రాజీనామా

**కోట, మేజర్ న్యూస్:** కోట మండలం చెందోడు సచివాల య పరిధిలో విధు లు నిర్వహిస్తున్న 11 మంది వలంటీర్లు, వంజివాక సచి వాల యానికి చెందిన ఇద్దరు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీ నామాలు చేశారు.



శనివారం వారు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు సమర్పించారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వానికి వారధిగా లబ్ధిదారులకు అందజేశా మన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, అనారోగ్యంగా ఉన్న రోగులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశామన్నారు. అలాంటిది వాలంటీర్లను ప్రతిపక్ష పార్టీలు హేళన చేస్తున్నాయన్నారు. అందుకు మనస్థాపం చెంది తాము స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకుంటూ రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.

## ఊపిరి ఉన్నంత వరకు వీఎన్ఆర్‌తోనే

**- పూతలపట్టు కాజీ సాబ్, మాలిక్ జహరుద్దీన్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** తను ఉన్నంతకాలం వియన్ఆర్‌తోనే ఉంటామని వైసిపి పార్టీని వీడే ప్రసక్తే లేదని పూతలపట్టు కాజీ సాబ్ మాలిక్ జహరుద్దీన్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక కొంగారెడ్డి పల్లి నందు గల వైసిపి పార్టీ కార్యాలయంలో మైనారిటీ నాయకులతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలిక్ జహరుద్దీన్ మాట్లా డుతూ గత మూడు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ నాయ కులు మాట్లాడుతామని పిలిచి తమకు టిడిపి కండువ కప్పేసారని మాలిక్ జహరుద్దీన్ తెలిపా రు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి వైసిపి పార్టీతోనే సాధ్యమని ముస్లింలు ఎప్పుడు వైయస్ఆర్సీపీ కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటామన్నారు. మతతత్వాలను రెచ్చగొట్టే



మాట్లాడుతున్న మైనారిటీ నాయకులు

పార్టీ లకు తాము ఎప్పుడు మద్దతు ఇవ్వపోమన్నారు. అలాగే బిజెపికి ఎప్పుడు మద్దతివ్వమని బిజెపి మద్దతు తీసుకున్న పార్టీలకు కూడా తాము మద్దతు పలకమన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎం సి విజయానంద రెడ్డి చిత్తూరు నియోజకవర్గంలో చేసినటువంటి సేవా కార్యక్రమాలు గతంలో ఏ పార్టీ నాయకుడు కూడా చేయలేదని చెప్పారు. గత ప్రభుత్వంలో చిత్తూరు నగరంలో గేటు పేరుతో పేదల రక్తాన్ని తాగుతున్న వారి నుండి విజయానంద రెడ్డి చిత్తూరు మార్కెట్ వేలం , చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి గేటు వేలం కోట్లాది రూపాయలు రూపా యల తన సొంత నిధులు చెల్లించి మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. అనేక మంది చిరు వ్యాపారం లో, ముస్లిం మైనారిటీ వ్యాపారులు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు కూడా సాయి మహల్ కు 50 లక్షలు వెచ్చించి పునర్నిర్మాణం చేపట్టారన్నారు. ముస్లింలు ఎప్పుడు వైఎస్ఆర్సిపికి అండగా ఉంటామని చెప్పారు. మీడియా సమావేశంలో ముస్లిం నాయకులు నవాజ్ భాషా, నౌసాద్, అల్తాఫ్, మున్నాభాయ్ మహమ్మద్ బాయ్, సౌకద్ భాయ్, మహిళా విభాగం వైఎస్ఆర్సిపి మాజీ అధ్యక్షురాలు గాయత్రి దేవి తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ సభను జయప్రదం చేయండి

**- తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వర్గీయ ఎన్టీఆర్ తనయులు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్వర్ణాంధ్ర సహకార యాత్రలో భాగంగా రేణిగుంట పట్టణం నందు బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ జయప్రదం చేయాలని తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభకు ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు అందరూ తప్పకుండా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కేంద్రంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కార్వేటినగరం చెందిన లలితమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా వారు కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నాగార్జున రాజేష్ శ్రీకాంత్ పృధ్వి అమరా చంద్ర రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

**కోట, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో శంకరయ్య, తాసిల్దార్ నాగరాజారావు ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్ హాజరు కాకపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని పలు పలు శాఖల అధికారులు, సెక్రటరీలు మాత్రమే హాజరయ్యారు.

## వైసీపీ విజయం కోసం విస్తృత ప్రచారం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమున అభినయ రెడ్డి విజయం కోసం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. శనివారం సాయంత్రం 47వ డివిజన్ 193,194 పోలింగ్ బూత్ ల పరిధిలో కార్పొరేటర్ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన అభినయ్, గురుమూర్తిని భారీ మెజారిటతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రా రెడ్డి, దేవదానం, విడగొట్టు రమణ, పాదిరి ద్వారకనాథ రెడ్డి, మల్లంగుంట కరుణాకర రెడ్డి, మాధవ నాయుడు పాల్గొన్నారు.

**జనసేన నుంచి భారీ చేరికలు...** జనసేన పార్టీకి సంబంధించిన 47వ డివిజన్ నాయకులు ప్రసన్నకుమార్, కార్తీక్, పెరుమాళ్, నారాయణ, కృష్ణ, రమేష్, సుబ్బు, గణేష్, ధనపాల్, ప్రశాంత్ కుమార్ ఆపార్టీకి గుడ్ బై చెప్పి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. జీవకోన వద్ద శనివారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు విడగొట్టు రమణ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరగా. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి కండువాలు కప్పి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## ఆరణి శ్రీనివాసులను అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని టిడిపి నేత సత్తు మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం 45 డివిజన్ యూనిట్ ఇన్చార్జ్ సత్తు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు లోకనాథం యాదవ్ బూత్ కన్వీనర్లు సుజాత రవి జగన్నాథం సూరిబాబు లోకేష్ మైసమ్మ జనసేన నాయకులు కిరణ్ శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరణినీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విజ్ఞప్తి చేశారు.



# బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ మెగా జాబ్ మేళా కు అనూహ్య స్పందన

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు బి.సి.ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యములో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, కుప్పం డిగ్రీ కాలేజీ లో 27 ఏప్రిల్ శనివారం నాడు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్యస్పందన లభించినట్లు బి.సి.ఎన్వి విద్యాసంస్థల అధినేత బి.సి. నాగరాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలిని, శ్రద్ధాసక్తులతో విద్యాభ్యాసం పూర్తి చేసి భవిష్యత్త్పై ఆలోచనతో ముందుకు సాగాలని మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ పడాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు బి.సి.ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమా



రు 527 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. ఈ మెగా జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలైన రీనెక్స్ టెక్నాలజీస్, కాన్ సెంట్రిక్స్, దివిత్ టెక్నాలజీస్, క్రై డాస్ టెక్నాలజీస్, ఆక్సిస్ పే టియం, టాటా కాపిటల్ ,టాటా స్ట్రీవ్, డెల్ఫి టీవీఎస్ టెక్నాలజీస్ టాటా ఎలక్ట్రానిక్స్, మిత్సు బాసికాల్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్, జెడ్ ఎఫ్ రానే, లాంటి సుమారు 25 ఐటీ ఫార్మా కంపెనీలతో పాటు బ్యాంకింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని నెలకు కనీసం రూ.15వేలు మొదలుకుని రూ.45వేల జీతంతో సుమారు 338 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి నియామక పత్రాలు అందజేశారు.జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన నిరుద్యోగులను కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్ అభినందిస్తూ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం ఏ చోటు ఇచ్చిన అక్కడకి వెళ్లి పనిచేసి స్థిరపడి తరువాతి వారికీ మార్గదర్శంగా ఉండాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకరబాబు,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.భాస్కరన్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డా.జయకుమార్, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవాస్తవాలను ప్రచారం చేయడం టీడీపీ నైజం

**- వైసీపీ యువ నేతలు ఆరోపణ**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వాస్తవాలను ప్రజల మదిలో అవాస్తవాలుగా చిత్రీకరించాలని ప్రయత్నాలు చేసే నైజం తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని వైసీపీ తిరుపతి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆరే అజయ్ కుమార్ ఆరోపించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు 610 హామీలు ఇచ్చారని, అందులో ఎన్ని నెరవేర్చారో తిరుపతి పార్లమెంట్ డివిజన్ అధ్యక్షులు, జనసేన పార్టీ అధ్యక్షులు ప్రజలకు వివరించాలన్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చంద్రబాబు ప్రతిరోజు అప్పుచేసి ప్రభుత్వాన్ని నడిపారు అని విమర్శలు చేశారని, కూటమిగా ఏర్పడితే ఎటువంటి విమర్శలు వారికి కనపడవా అని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో మద్య నిషేధం చేస్తూ నిర్ణయం తీసుకుంటే లోకల్ గా ఉన్న సైంటిస్టులు నాటు సారా తయారీ కేంద్రాలను తెరిచారని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వానికి వారం ఏర్పడదా అని ప్రశ్నించారు. ఒకప్పుడు పాచిపోయిన లడ్డులు ఇచ్చి ప్రత్యేక హెూదా అంశం పరిచారని అన్న పవన్ కళ్యాణ్ ఈరోజు ఆ వాగ్దానాన్ని మరిచిన పార్టీలతో జతకట్టి ప్రజలకు మేలు చేసిన జగన్ ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏనాడైనా తిరుపతి అభివృద్ధి పనుల కోసం ఇటుక పేరుచ్చారా అని నరసింహ యాదవ్, పసుపులేటి హరిప్రసాద్ ను ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తన నామినేషన్ లో తన భార్య పేరు, పిల్లలు, ఆస్తుల వివరాలను ఎందుకు చూపలేదని జనసేన పార్టీ నాయకులను ప్రశ్నించారు. ఆరని శ్రీనివాసులకు చిత్తూరులో ప్రజా బలమే ఉంటే పార్టీ టికెట్టు ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా ఎందుకు పోటీ చేయలేదని పసుపులేటి హరిప్రసాద్ ప్రశ్నించారు. తిరుపతిలో అభివృద్ధి ఎవరు చేశారో, ఎవరిని ఎన్నికల్లో ఎన్నుకోవాలో ప్రజలు ఒక స్పష్టతలో ఉన్నారని



స్పష్టం చేశారు. కూటమి పార్టీల నాయకులు ఎన్ని విమర్శలు చేసిన ఎదుర్కొని బదులు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి యువ నాయకులు ధీరజ్, కార్తీక్, వంశి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతో ఆనందమయ జీవితం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**



నిత్యం భగవంతుని స్మరిస్తూ ఆధ్యాత్మికతో కొనసాగితే జీవితం ఆనందమయం అవుతుందని నగర సంకీర్తన మండలి అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి తెలియజేశారు. శని వారం ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అనేక ఆలయాలు ఉన్నాయి. వీటి సందర్శనార్థం నిత్యం వేలాదిమంది భక్తులు ఆలయాలను సందర్శించు కుంటారు. అయితే భక్తులతో పాటు నగరంలో మరింత భక్తి భావం పెంచా లన్న సంకల్పంతో నగర సంకీర్తన మండలిగా స్థానిక ప్రజలు ఏర్పడి ప్రతి శనివారం గోవింద నామ సంకీర్తనలతో ప్రజలలో భక్తి భావం పెంచేందుకు సంకల్పించారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం ఐదు గంటలకు దాదాపు 80 మంది భజన మండలి కళాకారులు సాంప్రదాయ దుస్తులతో తప్పేట తాళాలతో గోవింద నామ సంకీర్తన చేస్తూ మాడవీధుల్లో గాన గోష్టి చేపట్టారు. స్థానిక కళాకారులు మాట్లాడుతూ సకల దేవతల నిలయమైన తిరుపతి నగరంలో శ్రీవెంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ నగర సంకీర్తన చేయడం ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. అనంతరం నగర సంకీర్తన మండలి సభ్యులు మునిరత్నం ఆచారి, విక్రమ్ స్వామి కన్నా రెడ్డి అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు వాసు రెడ్డి, గుండాల గోపీనాథ్, పొన్నాల జేజిరెడ్డి, అన్నూరు మునిరత్నం ఆచారి, మునినాధ రెడ్డి, చెన్న, నవీన్ తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుపాల ఆచారి, షాంబోలా హరినాథ్, కొండే చెంగారెడ్డి, ధనమ్మ, సుశీల, జయమ్మ, పవిత్ర, మణికుమారి, ధనమ్మ, పద్మావతి, జయబాయి, శాంతమ్మ ఉమా పాల్గొన్నారు.

# గాండ్ల కులస్తుల అభివృద్ధి టీడీపీతోనే

**- మాజీ కౌన్సిలర్ గాండ్ల గిరిధర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మంచినీళ్ళగుంట 19 వవార్డు లో బిజెపి నాయకులు జవకుకుపల్లి రాజా ఆధ్వర్యంలో గాండ్ల కులస్తుల ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల అనే కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా తొమ్మిదవ వార్డు మాజీ కౌన్సిలర్ గాండ్ల గిరిధర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గాండ్ల కులస్తులను ఐక్యత పరుస్తూ రాబోయే శాసన సభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజక వర్గ ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగా బలపరిచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గాండ్ల కులస్తులు అభివృద్ధి చెందాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తొమ్మిదవ వార్డు మాజీ కౌన్సిలర్ గాండ్ల గిరిధర్ తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన గాండ్ల,తెలికుల బిసి డిక్లరేషన్ కరపత్రాలను ఇంటింటికి పంచి బొజ్జల గెలవాలి శ్రీకాళహస్తి వెలగాలి అని గాండ్ల కులస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాండ్ల,తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, గాండ్ల మాధవ, గాండ్ల గణేష్,గాండ్ల రాజేష్,గాండ్ల కృష్ణ,గాండ్ల మునికృష్ణ,షేక్ హుస్సేన్ పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి గాండ్లదుర్గమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న గాండ్ల కులస్తులు

## పోలింగ్ బూత్‌లు, చెక్ పోస్టుల తనిఖీ

**ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో తిరుపతిలోని పలు పోలింగ్ బూత్‌లను, చెక్ పోస్టులను 23- పార్లమెంటరీ నియోజకవం, 167 - తిరుపతి, 168 - శ్రీకాళహస్తి, 169- సత్యవేడు (ఎస్.సి) అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.శనివారం తిరుపతి పరిధిలోని ఎస్.వి. పాలిటెక్నిక్ కళాశాల, ఎస్వీ క్యాంపస్ స్కూల్,సత్యనారాయణ పురం కొర్లగుంట, తిరుమల పోలింగ్ స్టేషనను పరిశీలించారు. అలాగే తిరుపతి పరిధిలోని నారాయణాద్రి హాస్పిటల్ , విద్యా నగర్, తిమ్మి నాయుడు పాలెం వద్ద ఉన్న చెక్ పోస్టులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత పోలింగ్ స్టేషన్ల, తనిఖీ కేంద్రాల అధికారులు ఉన్నారు.

